తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్టేట్ రౌండప్
STATE ROUNDUP

ప్రజాజ్యోతి తెలంగాణ | గురువారం 09-5-2024 | పేజీల్-12

## క్రిశాంక్ బెయిల్ పిటిషన్ తీర్పు

### నేటికి వాయిదా వేసిన కోర్టు
### అరెస్ట్ అక్రమమన్న కెటిఆర్

హైదరాబాద్,మే8: బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్ బెయిల్ పిటిషన్‌పై తీర్పు గురువారానికి వాయిదా పడింది. వాదోపవాదనలు విన్న తర్వాత తీర్పును ఈ నెల 9వ తేదీకిజడ్జి వాయిదా వేశారు. వాస్తవానికి ఈ కేసు విచారణను 7వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ విచారించాల్సి ఉండే. కానీ కేసును 21వ సెషన్ జడ్జికి బదిలీ చేశారు. గురువారం రోజు 21వ సెషన్ జడ్జినే విచారణ చేపట్టనున్నారు.షరతులతో బెయిల్ మంజూరు చేయాలని, నిందితుడికి ఐపీసీ సెక్షన్ 468 వర్తించదని ఆయన తరపు న్యాయవాది కోర్టుకు నిన్న వెల్లడించారు. ఎలాంటి ఫోర్జరీ జరుగకుండానే ఐపీసీ సెక్షన్ 468ను పెట్టారని తెలిపారు. ఇటీవల అమిత్‌షా మార్ఫింగ్ వీడియో కేసులో కాంగ్రెస్ సోషల్‌మీడియా ప్రతినిధులపై నమోదైందని, వారిని అరెస్టు చేయరాదని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని, ఆ ఉత్తర్వు ఈ కేసుకు కూడా వర్తిస్తుందని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారం కీలకదశలో ఉన్న తరుణంలో బీఆర్ఎస్ సోషల్ మీడియాకు వెన్నెముకగా ఉన్న క్రిశాంక్ సేవలు ముఖ్యమని, బెయిల్ మంజూరు చేయాలని కోర్టును కోరారు. నిరుడు ఓయూ ఇచ్చిన నోటీసు, ఇటీవల జారీచేసిన సెలవు నోటీసుకు మధ్య వ్యత్యాసం గురించి పోలీసులు విచారణ చేపట్టకుండా కేసును నమోదు చేశారని తెలిపారు. విద్యుత్తు, నీటి కొరత ఉన్నదన్న విషయాన్ని

మిగతా 2లో..

## కడియం శ్రీహరి నకిలీ దళితుడు

### మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

హనుమకొండ,మే8: ఇటీవల బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య నిప్పులు చెరిగారు. బుధవారం హనుమకొండలో తాడికొండ రాజయ్య మాట్లాడుతూ.. కడియం శ్రీహరి నకిలీ దళితుడని ఆరోపించారు. అలాగే ఆయన కుమార్తె కడియం కావ్య నకిలీ మతస్థురాలన్నారు. శ్రీహరిపై కాంగ్రెస్ పార్టీలోని ఎమ్మెల్యేలంతా ఆగ్రహంతో ఉన్నారన్నారు. శ్రీహరిని ఓన్ చేసుకునేందుకు మిగతా 2లో..



### అరచేతిలో వైకుంఠం చూపిన
# కాంగ్రెస్

### మోసపూరిత హామీలతో గద్దెనెక్కారు
### 12 ఎంపి సీట్లు గెలిపిస్తే మళ్లీ కేసీఆర్ చక్రం తిప్పుతారు
### నాగర్ కర్నూల్ ప్రచారంలో కేటీఆర్



నాగర్‌కర్నూల్,మే8: కాంగ్రెస్ పార్టీ అరచేతిలో వైకుంఠం చూపితే మన ప్రజలు మోసపోయారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. చేతకాని ఎన్నో హామీలు ఇచ్చారని.. మహిళలకు రూ.2500, పెద్ద మనుషులకు రూ. 4 వేలు, తులం బంగారం, స్కూటీలు అంటే ప్రజలు నమ్మారని అన్నారు. కాంగ్రెస్ నేతలు సహా ఇక్కడి ఎమ్మెల్యే ఆరు గ్యారంటీల్లో తాము ఐదు గ్యారంటీలు అమలు చేశామని అంటున్నాడని.. రైతుభరోసా, రుణమాఫీ, రూ. 2500, స్కూటీలు, తులం బంగారం వచ్చినయా? అని కేటీఆర్ ప్రశ్నించారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని కల్వకుర్తి రోడ్ షో లో పాల్గొని కేటీఆర్ మిగతా 2లో..

## బిఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి

### దానిని ప్రజలు ఎప్పటికీ మరవరు
### తలసానితో కలసి పద్మారావు ప్రచారం



హైదరాబాద్,మే8: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి, నిర్వహించిన సంక్షేమ పథకాలు ప్రజలు ఎప్పటికీ మరచిపోలేరని సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావుగౌడ్ అన్నారు. సనత్‌నగర్ నియోజకవర్గంలోని బన్సీలాల్‌పేట్, భోలక్‌పూర్, జీవై.కంపౌండ్, బోయగూడ తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్, బీజేపీ విధానాల పట్ల ప్రజలు ఏవగించుకుంటున్నారని పద్మారావు పేర్కొన్నారు. అందుకే లోక్‌సభ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ ను గెలిపించాలని మిగతా 2లో..

### కెసిఆర్ కొత్త నాటకాలతో
## వస్తున్నారు

### ఎన్నికట్టలు తీసుకుని వెంకట్రామిరెడ్డికి సీటు ఇచ్చారు
### మీడియా సమావేశంలో విమర్శలు గుప్పించిన రఘునందన్

సిద్దిపేట,మే8: బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ నయా నాటకాలకు తెర లేపుతున్నారని బీజేపీ మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు విమర్శలు గుప్పించారు.

మిగతా 2లో..



# క్రిశాంక్ బెయిల్ పిటిషన్ తీర్పు

మొదటిపేజీ తరువాయి..

తప్పుపట్టడంలో అర్థంలేదని, రాజకీయాలను అడ్డంపెట్టుకుని సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యర్థి పార్టీకి చెందిన వారిపై కేసులు నమోదు చేయిస్తున్నారని పేర్కొన్నారు. ఇదిలావుంటే భారాస నేత క్రిశాంక్ అరెస్టు అప్రజాస్వామికమని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం మెస్‌ల మూసివేతపై దుష్ప్రచారం చేసిన కేసులో చంచల్‌గూడ జైలులో ఉన్న క్రిశాంక్‌ను ఆయన కలిశారు. అనంతరం మాట్లాడుతూ.. క్రిశాంక్ చేసింది తప్పయితే తాను జైలుకు వెళ్తానన్నారు. సీఎం రేవంత్‌కు దమ్ముంటే ఆయన పెట్టిన సర్క్యులర్, తమ పార్టీ నేత పెట్టిన సర్క్యులర్ నిపుణుల ముందు పెట్టాలన్నారు. తప్పు చేసిన వారిని జైల్లో పెట్టాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తన భర్తపై తప్పుడు కేసు పెట్టారని క్రిశాంక్ భార్య సుహాసిని ఆరోపించారు. ఇలాంటి కేసులు ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. తమకు న్యాయం చేయాలని కోరారు. ఓయూ మెస్‌ల మూసివేతపై సర్క్యులర్‌ను మార్ఫింగ్ చేశారన్న అభియోగంపై ఈ నెల 1న క్రిశాంక్‌ను అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

## కెసిఆర్ కొత్త నాటకాలతో
# వస్తున్నారు

మొదటిపేజీ తరువాయి..

బుధవారం మీడియాతో మాట్లాడుతూ... రఘునందన్ రావు దుబ్బాకలో ఓడిపోతే కేసీఆర్ కామారెడ్డిలో ఓడిపోలేదా అని అన్నారు. పోలీసులతో డబ్బులు పంచి గెలిచినందుకు కేసీఆర్‌కు సిగ్గు ఉండాలంటూ వ్యాఖ్యలు చేశారు. వెంకట్ రాంరెడ్డి ఎన్ని కట్టలు కట్టించినందుకు మెదక్ సీటు ఇచ్చావ్ కేసీఆర్ అని నిలదీశారు. కేసీఆర్ డబ్బులు ఇచ్చి గెలిచారని రాధ కిషన్ రావు చెప్పలేదా అని ప్రశ్నించారు.

దుబ్బాక బై ఎన్నికల్లో నిన్ను, నీ అల్లున్ని కొట్టలేదా కేసీఆర్ అంటూ నిలదీశారు. సిద్దిపేట జిల్లాలలో వంద మంది తనలాంటి జీవితాలను కేసీఆర్ ఆగం చేశారని మండిపడ్డారు. మెదక్‌తో కేసీఆర్‌కు పేగు బంధం ఉన్నదని సెంటిమెంట్ పండిస్తున్నారన్నారు. కేసీఆర్‌కు తెలంగాణ పౌరుషం ఉంటే డబ్బులు పంచలేదని వేంకటేశ్వర స్వామి ఆలయానికి వచ్చి ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు. టీఆర్ఎస్‌లో పనిచేసిన నాయకులకు కేసీఆర్ ఎందుకు టికెట్ ఇవ్వలేదని అడిగారు. కేసీఆర్ కామారెడ్డిలో, కూతురు నిజామాబాద్‌లో చెల్లలేదని.. కొడుకు ఎంపీగా పోటీకి ముందుకు రాలేదని ఎద్దేవా చేశారు. కేసీఆర్, హరీష్ రావుఃకు వెంకట్ రాంరెడ్డి బినామీ కాదని చెప్పాలని డిమాండ్ చేవఆరు. కేసీఆర్‌కు వెంకట్ రాంరెడ్డి ముద్దు అయితే శ్రీకాంత్ చారి తల్లికి ఎందుకు సీటు ఇవ్వలేదన్నారు. రఘునందన్ రావు మెదక్ ఎంపీగా గెలవడం ఖాయం... మిమ్మల్ని శ్రీ కృష్ణ జన్మస్థలంకు పంపడం ఖాయం అని రఘునందన్ రావు స్పష్టం చేశారు.

# కడియం శ్రీహరి నకిలీ దళితుడు




మొదటిపేజీ తరువాయి..

ఆ పార్టీలో ఎవరు ముందుకు రావడం లేదని చెప్పారు. అలాగే కడియం శ్రీహరిపై కాంగ్రెస్ కార్యకర్తలు ఆగ్రహంతో రగిలిపోతున్నారని చెప్పారు. ఈ నాలుగు నెలల్లో నాలుగు లక్షల మందికి కల్యాణ లక్ష్మి పథకం వర్తింప చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని తాటికొండ రాజయ్య డిమాండ్ చేశారు. ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో స్టేషన్ ఘనాపూర్ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా కడియం శ్రీహరి గెలుపొందారు. అనంతరం ఆయనతోపాటు ఆయన కుమార్తె కడియం కావ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే వరంగల్ ఎంపీ అభ్యర్థిగా కడియం కావ్య పేరును బీఆర్ఎస్ పార్టీ ఖరారు చేసింది. అయితే తాను ఎన్నికల బరిలో దిగనంటూ.. కారు పార్టీ అధినేత కేసీఆర్‌కు లేఖ రాసింది. ఆ క్రమంలో తాను ఎందుకు ఎన్నికల బరిలో నిలవడం లేదో కారణాలు సైతం ఆ లేఖలో పొందు పరిచింది. అనంతరం కడియం శ్రీహరి, కడియం కావ్య ఇద్దరు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో వరంగల్ లోక్ సభ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కడియం కావ్య పేరు ఆ పార్టీ అధిష్టానం ఖరారు చేసింది. ఇటువంటి పరిస్థితుల్లో కడియం శ్రీహరిపై బీఆర్ఎస్ పార్టీ నేతలు మండిపడుతున్నారు.

# బిఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి..

ప్రజలు అనుకుంటున్నారని పద్మారావు పేర్కొన్నారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి, సికింద్రాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి ద్వారా ప్రజలకు కలిగిన లాభమే లేదని విమర్శించారు. ఎంపీగా పద్మారావు విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి తీగుళ్ల పద్మారావు గౌడ్‌ను ఎన్నికల్లో గెలిపించాలని ఆ పార్టీ యువ నాయకుడు తీగుళ్ల కిరణ్‌కుమార్‌గౌడ్, బౌద్ధనగర్ డివిజన్ కార్పొరేటర్ కందిశైలజ బుధవారం బౌద్ధనగర్ డివిజన్లో పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్లమెంట్‌లో తెలంగాణ బాణి వినిపించాలంటే కారు గుర్తుకు ఓటు వేసి పద్మారావు గౌడ్‌ను గెలిపించాలని మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. డివిజన్ పరిధిలోని ఆయిల్ డిపో, రైల్వే క్వార్టర్స్ తదితదిర ప్రాంతాల్లో డివిజన్ అధ్యక్షుడు ఎ.ఆర్.కృష్ణ, కార్యకర్తలతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు.

## అరచేతిలో వైకుంఠం చూపిన
# కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి..

ప్రసంగించారు. స్కూటీలు లేవు గాని...కాంగ్రెసోళ్ల లూటీ మాత్రం మొదలైంది. సిగ్గు లేకుండా ఐదు గ్యారంటీలు అమలు చేసిన అని రేవంత్ రెడ్డి అంటున్నాడు. లంకెబిందెల ఉంటాయనుకొని వచ్చినా అని అంటున్నాడు. దొంగలు కదా లంకెబిందెల కోసం వెతికేది. రేవంత్ రెడ్డివి అన్ని రోత మాటలే. ఆయన మాటలు వింటుంటే ఈయన మన ముఖ్యమంత్రా అని బాధనిపిస్తోంది. మెడల పేగులు వేసుకుంటా, జేబుల కత్తెర పెట్టుకుంటా అని అంటాడు. సీఎం చేసే పనులా అవి? కాంగ్రెస్ కు ఓటు వేస్తే మేము ఏ హామీలు అమలు చేయకున్నా సరే ప్రజలు మాకే ఓటు



వేశారని రేవంత్ రెడ్డి అంటాడు. హామీలు అమలు చేయకపోయినా ఓటు వేస్తే కచ్చితంగా ఇచ్చిన హామీలను ఎగ్గొడతాడు. చోటా భాయ్ కాంగ్రెస్, బడే భాయ్ బీజేపీతో మనకు పోటీ అని అన్నారు. మో అంటే నరేంద్రమోడీ కాదు...నమ్మించి మోసం చేసే వ్యక్తి. రైతుల ఆదాయం డబుల్, ఏటా 2 కోట్ల ఉద్యోగాలు, ఐదు ట్రిలియన్ డాలర్లు, బు÷-లలెట్ ట్రైన్ అన్నాడు. ఒక్కటైనా అయ్యిందా? పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు జాతీయ హోదా ఇయ్యలే. కృష్ణా నీళ్ల వాటా తేల్చలేదు. ఒక్క పని చేయకుండానే ఓటు వేయమంటారు. ఎందుకంటే గుడి కట్టినం అంటారు. గుడి కట్టుడు ఒక్కటే ఓటు వేసేందుకు కారణమైతే కేసీఆర్ కట్టలేదా యాదాద్రి. దేవున్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తున్నామా? కేసీఆర్ గారు కాళేశ్వరం లాంటి ఆధునిక దేవాలయం కట్టిండు. రిజర్వాయర్లు, చెరువులను పూర్తి చేసిండు. వాటికి కూడా దేవుళ్ల పేర్లు పెట్టిండు. బీజేపోళ్లు రాజ్యాంగాన్ని రద్దు చేసే కుట్ర కూడా చేస్తున్నారు. అబ్ కీ బార్ 400 అంటున్నారు బీజేపోళ్లు. మరి ఆయన మళ్లీ గెలిస్తే పెట్రోల్, డీజిల్ ను రూ.400 చేస్తడు. సిలిండర్ 1200 లు చేసిన సరే ప్రజలు నాకే ఓటు వేస్తరని ధరలు మరింత పెంచుతాడు. మోదీ ప్రధాని అయినప్పటికి ఇప్పటికీ క్రూడ్ ఆయిల్ ధర 16 డాలర్లు తగ్గింది. మరి క్రూడ్ ఆయిల్ ధర తగ్గిన తర్వాత కూడా పెట్రోల్, డిజీల్ ధరలు ఎందుకు పెరిగినయ్? ప్రజల ముక్కు పిండి రాష్ట్రాలకు వాటా దక్కకుండా సెస్ వేసి రూ. 30 లక్షల కోట్లు వసూలు చేసిండు. 34 శాతం పన్ను అదనంగా వేసి మన దగ్గర నుంచి 30 లక్షల కోట్లు వసూలు చేసిండు. ఏం చేసినవయ్యా ఆ పైసలు అంటే జాతీయ రహదారులు కట్టినా అంటాడు. మరి టోల్ ఎందుకు వసూల్ చేసివంటే చెప్పడు.

రూ. 30 లక్షల కోట్ల నుంచి అదానీ, అంబానీ లాంటి పారిశ్రామిక వేత్తలకు రూ.పద్నాలున్నర లక్షల కోట్లు రుణమాఫీ చేసిండు. పేదలను కొట్టిండు. పెద్దలకు పెట్టిండు. కాకులను కొట్టిండు...గద్దలకు పెట్టిండు. సరిగ్గా ఐదు నెలల కింద జైపాల్ యాదవ్ అన్నను గెలిపించాలని కోరాం. కానీ మీకు ఏం కోపం వచ్చిందో గెలిపియలే. మా ఎమ్మెల్యే ఓడిపోతాడు కానీ..కేసీఆరే సీఎం అవుతారని భావించారు కదా? కల్వకుర్తిలో గతంలో పార్టీ తరపున ఏమైనా తప్పులు జరిగి ఉంటే మనసులో నుంచి వాటిని తీసేయండి. కరెంట్ కష్టాలు, మోటార్లు కాలే సమస్య మొదలైందా? మార్పు బాగుందా? అని అన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడే బాగుండే అనుకునేటోళ్లకు మంచి ఉపాయం చెబుతా. 10-12 సీట్లు ఇస్తే మళ్లీ కేసీఆర్ రాష్ట్ర రాజకీయాలను శాసిస్తారు. గుంపు మేస్త్రి ఇంటికి పోతాడు. ప్రభుత్వాన్ని నడుపుడంటే పాన్ డబ్బా నడిపినట్లు కాదు రేవంత్ రెడ్డి. పరిపాలన అంటే మాటలు చెప్పినంత సులభం కాదు. ఒక్కసారి మనం మోసపోతే మన తప్పు. రెండోసారి కూడా మోసపోతే అది మన తప్పే అవుతుంది. అధికారిగా అద్భుతాలు సృష్టించిన మొనగాడు మన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారు. ఇలాంటి చదువుకున్న వ్యక్తి పార్లమెంట్ లో ఉంటే మన గౌరవం పెరుగుతుంది. ఎనిమిదేళ్ల సర్వీసు ఉన్నప్పటికీ ప్రజా సేవ కోసం బీఆర్ఎస్ ను ఎంచుకున్నారు. కాంగ్రెస్ పార్టీ వాళ్లు ఎన్నో పదవుల ఇస్తామని ఆశ చూపిన సరే ఆయన బీఆర్ఎస్ లో చేరిండు. కనుక ఓటు వేసే ముందు తప్పకుండా ఆలోచించాలె ఓటు వేయాలె‘ అని కేటీఆర్ మాట్లాడారు.

# రైతుల సంక్షేమం పాటుపడే ఏకైక పార్టీ కాంగ్రెస్

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :**

రైతుల సంక్షేమం కోసం పాటుపడి పని చేసే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ నాయిని నర్సింహారెడ్డి, మెదక్ పార్లమెంటు నియోజక వర్గ ఇంఛార్జి ముదిగొండ శ్రీనివాస్ లు అన్నారు.సిద్దిపేట ప్రెస్ క్లబ్లో నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ నాయకులు



మాట్లాడారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో రైతులందరూ కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి కానీ, గతంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కానీ రైతులకు చేసింది ఏమీ లేదన్నారు. కుల రాజకీయాలను ప్రోత్సహించిన టిఆర్ఎస్ పార్టీకి కానీ, మత రాజకీయాలు చేస్తున్న బిజెపికి కానీ ఓటు వేయొద్దని, అన్ని వర్గాల అభివృద్ధిని కాంక్షించే కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంటు అభ్యర్థి నీలం మధుకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బాల కృష్ణారెడ్డి, నాయకులు తిర్మల్ రెడ్డి, లో కొండము శ్రీనివాస్ రెడ్డి, ఎద్దు రాజయ్య యాదవ్ , పీ. సత్యనారాయణ గౌడ్, బోయ ఎల్లయ్య, జనార్దన్ రెడ్డి, వట్టిపల్లి రాజిరెడ్డి, రాజేశం గౌడ్, మహిపాల్ రెడ్డి, మానిండ్ల రాజు, జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రేవంత్ రెడ్డి సారధ్యంలోనే అందరికి న్యాయం

## బిసి బిడ్డ నీలం మధును గెలిపించండి
## రాష్ట్ర నాయకురాలు సుహాసిని రెడ్డి
## మండల అధ్యక్షులు మల్లేష్ గౌడ్
## ఉపాధి హామీ కూలీల వద్ద ప్రచారం

**కొల్చారం ప్రజాజ్యోతి :** మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కు ఓటేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని మండలం పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్ కోరారు.బుధవారం నాడు అప్పాజీ పల్లి, పోతం శెట్టి పల్లి గ్రామంలో రాష్ట్ర నాయకురాలు చిలుముల సుహాసిని రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందపురం సావిత్రి రెడ్డి తో కలిసి ఉపాధి హామీలో పనిచేస్తున్న గ్రామ-స్తుల దగ్గరికి వెళ్లి ప్రచారంనిర్వహించారు.హామీలు ఏదైతే రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీలు అదేవిధంగా కేంద్రంలో అధికారంలోకి వస్తే పాంచ్ న్యాయ పచ్చీస్ గ్యారెంటీ కార్డును ఉపాధిలో పనిచేస్తున్న వారికి చూపిస్తూ కనీస వేతనంగా రోజువారీగా 400 రూపాయలు మీకు చేయడం జరుగుతుందన్నారు . ఈజీఎస్ పథకం తెచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని వారికి క్లుప్తంగా వివరించారు. ప్రజల నుంచి మంచి స్పందన ఉంది కచ్చితంగా చేతి గుర్తు ఓటు వేసి నీలం మదును గెలిపిస్తామని హామీ ఇచ్చారు.అదేవిధంగా వివిధ గ్రామాలలో కూడా ఉపాధి హామీల పని చేస్తున్న నగరం గ్రామ ప్రజలను కలిసి వారికి కూడా నీలం మధు ఓటేసి కాంగ్రెస్ పార్టీ గెలిపించాలని కోరారు . ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్, ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్, మండల కాంగ్రెస్ పార్టీ ట్రెజరర్ మధుసూదన్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు వెంకట్ గౌడ్ ( గజినీ ), మన్నే శ్రీనివాస్, గడ్డ మీది నర్సిములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి,చిన్న



గణపురం గ్రామ పిఎసిఎస్ చైర్మన్ నాగన్న,ప్రభాకర్ రెడ్డి రంగంపేట గ్రామ శాఖ అధ్యక్షుడు గొండ కృష్ణ, బీసీ సెల్ మండల కార్యదర్శి వెంకట గౌడ్, వంజరి రాజు, నాగం రమేష్, సత్యనారాయణ, అశోక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అన్నారెడ్డి సుభాష్‌రెడ్డి చొరవతో కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

### మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు గెలుపు ఖాయం

రాయపోల్ మే 8 ప్రజా జ్యోతి





సీనియర్ నాయకులు అన్నారెడ్డి సుభాష్‌రెడ్డి సూచన మేరకు బుధవారం దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ తదితర గ్రామాల నుంచి వివిధ పార్టీలకు చెందిన వందలాదిమంది కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. దౌల్తాబాద్‌లో జరిగిన కాంగ్రెస్ రోడ్ షోలో వారందరినీ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు కాంగ్రెస్ పార్టీ లో చేర్చుకున్నారు. ఆయా పార్టీల నుండి వందలాది మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ప్రోత్సహించిన అన్నారెడ్డి సుభాష్‌రెడ్డికి నీలం మధుతో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

బుధవారం రాయపోల్‌లో జరిగిన కాంగ్రెస్ ఎన్నికల ప్రచార రోడ్ షోలో మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. తాను మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేనని సీఎం రేవంత్‌రెడ్డితో ఉన్న చనువుతో దుబ్బాకకు అదనపు ఇళ్ల మంజూరీకి ప్రయత్నిస్తానని తెలిపారు. రాష్ట్రంలో దుర్మార్గమైన పరిపాలనను తరిమేశారని ఇప్పుడు కేంద్రంలో బీజేపీని తరిమేసి కాంగ్రెస్‌ను గెలిపించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. నీలం మధును భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. అభ్యర్థి నీలం మధు మాట్లాడుతూ ఇచ్చిన గ్యారెంటీలను యుద్ధ ప్రాతిపదికన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. ఎమ్మెల్సీగా ఉన్న వెంకట్రాంరెడ్డి, ఎమ్మెల్యేగా పని చేసిన రఘునందన్‌రావు దుబ్బాకలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని ఆరోపించారు. తనను గెలిపిస్తే అందరికీ అందుబాటులో ఉండి అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మామిడి మోహన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సుధాకర్, నాయకులు కనకయ్య, కిష్టారెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దౌల్తాబాద్‌లో.. జన నీరాజనం..

## దుబ్బాక నియోజకవర్గంలో
## ఎంపీ అభ్యర్థి నీలం మధు ప్రచారం
## స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు
## భారీగా తరలివచ్చిన మహిళలు
## నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీనివాస్ రెడ్డి
## ఆధ్వర్యంలో రోడ్ షో, కార్నర్ మీటింగ్

రాయపోల్ మే 8 (ప్రజా జ్యోతి)

మెదక్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ దుబ్బాక నియోజకవర్గం దౌల్తాబాద్ లో చేపట్టిన ప్రచారానికి జన నీరాజనం పలికారు. రాయపోలు నుంచి దౌల్తాబాద్ కు చేరుకున్న ఎంపీ అభ్యర్థి నీలం మధుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ప్రచారం రోడ్ షో కార్యక్రమానికి మహిళలు భారీగా తరలివచ్చారు. దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో దౌల్తాబాద్ లో ర్యాలీ, రోడ్ షో నిర్వహించారు. ప్రచార రథంలో ఎంపీ అభ్యర్థి నీలం మధు అభివాదం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు పడాల రాములు, స్థానిక ఎంపీటీసీ ఆది వేను,మద్దుల సోమేశ్వర్ రెడ్డి,గాల్ రెడ్డి,మామిడి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. దౌల్తాబాద్ కార్నర్ మీటింగ్ లో ఎంపీ అభ్యర్థి నీలం మధు మాట్లాడారు. భారత రాజ్యాంగాన్ని మారుస్తామంటున్న బిజెపి కనుక మరోసారి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు, ఉద్యోగాలలో పిల్లల భవిష్యత్తు ఏమవుతుందో? ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని సూచించారు. దేశంలో ప్రైవేటీకరణను ప్రోత్సహిస్తున్న బిజెపి ఈసారి అధికారంలోకి వస్తే ధరలు ఆకాశాన్ని అంటుతాయని తెలిపారు. దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి రాబోతుందని, ఉపాధి కూలీలందరికీ మంచి రోజులు రాబోతున్నాయన్నారు. ఉపాధి కూలీలందరికీ 365 రోజులు పని కల్పించేందుకు కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. అలాగే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పనకు కూడా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏమిచ్చిందని ప్రశ్నిస్తున్న వారు ఇందిరమ్మ హాయంలో ఇండ్లు, భూములు, పరిశ్రమలు నెలకొల్పి ఉపాధి బాటలు వేసిన విషయాలను గుర్తించుకోవాలన్నారు. అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తోందన్నారు.పార్లమెంట్ ఎన్నికలలో ప్రతి ఒక్కరూ ఆలోచించి ఓటేయాలని సూచించారు. తనను ఎంపీగా గెలిపిస్తే రాష్ట్ర ప్రభుత్వ, ఎంపీ నిధులను తీసుకొచ్చి ఈ ప్రాంత అభివృద్ధికి బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు.







## ప్రకృతితో మమేకం అయితే ప్రతిధ్వని సంగీతమే అవుతుంది

**జగదేవపూర్, మే 8(ప్రజాజ్యోతి):** చిన్నప్పటినుండి ప్రకృతి ఒడిలో మమేకమైతే ప్రతిధ్వని సంగీతమవుతుందని ప్రముఖ సంగీత విద్వాంసులు, చిల్డ్రన్ మ్యూజిక్ అకాడమీ వ్యవస్థాపకులు రామాచారి గారు అన్నారు. మంగళవారం జగదేవ్పూర్ మండల కేంద్రంలోని ఎస్ వి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన చిన్నయ్య మిషన్ చిల్డ్రన్స్ క్యాంప్ ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు, ఆయన మాట్లాడుతు బాల్యం నుండి శ్లోకాలు, సంగీతం వైపు అడుగులు వేస్తే జీవితం నందన వనం అవుతుందని ఆయన అన్నారు. తమ సంస్థ ఆధ్వర్యంలో చిన్నారులకు ఉచితంగా తమ అకాడమీ తరపున సంగీతం నేర్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎస్సై చంద్రమోహన్, స్వామీజీ యజ్ఞానంద, అధ్యక్షులు పేర్ల సత్తయ్య, సభ్యులు, చిన్నారులు, వివిధ గ్రామాల ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.

## చేర్యాల మండలంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రచారం

**చేర్యాల ప్రజాజ్యోతి :** భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశం కు మద్దతుగా మండలంలోని పలు గ్రామాల్లో పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం విఫలమైందని, మళ్లీ పార్లమెంటు ఎన్నికల్లో కొత్త హామీలు ఇస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. మండలం ఆకునూరు గ్రామం



లో అకాల వర్షాలకు తడిసిన వరి ధాన్యాన్ని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పరిశీలించారు .

రైతులను కలసి వారితో మాట్లాడారు సంబంధిత అధికారులతో మాట్లాడి ధాన్యం తరలించే విధంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు . గత వారం రోజుల పైగా ధాన్యాన్ని అమ్మకానికి తీసుకోని వస్తే అధికారులు కొనుగోళ్లు చేపట్టకుండా నిర్లక్ష్యం చేశారన్నారు . ధాన్యం కోనుగోలు చేయాలనీ డిమాండ్ చేశారు .ఎండ వస్తుందని తడిసిన ధాన్యం ఒక రోజులో ఆరిపోతుందని రైతుల వద్ద నుండి ధాన్యాన్ని ఆలస్య చేయకుండా కొనాలని అన్నారు. రైతులు అధైర్య పడవద్దని తాను అందుబాటులో ఉంటానని రైతులకు తెలిపారు. ప్రాంత సమస్యలపై అసెంబ్లీలో గళం విప్పడం జరిగిందనీ, అలాగే పార్లమెంట్ లో ఈ ప్రాంత సమస్యలపై మాట్లాడాలంటే బిఆర్ఎస్ అభ్యర్థి కి ఓటు వేసి పార్లమెంట్ కు పంపించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్, మండల అధ్యక్షులు మల్లేశం, పట్టణ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు ముస్త్యాల బాల నర్సయ్య, అంకుగారి శ్రీధర్ రెడ్డి,పెడతల ఎల్లారెడ్డి, టిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి గదరాజు చందు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మన్నే శ్రీనివాస్ రెడ్డికి మద్దతుగా టిఆర్ఎస్ చేరిన యువకులు

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 08 (ప్రజా జ్యోతి):** బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన ఎంపీ అభ్యర్థి మన్న శ్రీనివాస్ రెడ్డికి మద్దతుగా బుధవారం నారాయణపేట జిల్లా మక్తల్



పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే నివాసంలో మక్తల్ మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు యువకులు భారీ ఎత్తున చేరారు. పట్టణంలోని మూడో వార్డుకు చెందిన బంగారి రఘు జుట్ల అనీలు సచిన్ ఎలిగండ్ల చంద్రశేఖర్ రాము జూట్ల బంగారు భరత్ చెట్ల శ్రీనివాసులు నాగరాజు గణేష్ పరశు రాముడు ఆ తో పాటు మరో 50 మంది చేరారు అదేవిధంగా మాగనూరు మండల పరిధిలోని నేరడగం గ్రామానికి చెందిన బిజెపి కాంగ్రెస్ నాయకులు దాదాపు 50 మంది టిఆర్ఎస్ లో చేరారు. అంతేకాకుండా కృష్ణ మండలంలోని హిందూపూర్ గ్రామానికి చెందిన 20 మంది పార్టీలకు చెందినవారు గులాబీ కండువని కప్పుకున్నారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీని నమ్ముకుని వచ్చిన ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా స్వాగతం పలుకుతున్నట్లు చెప్పారు అదే విధంగా వారికి భవిష్యత్తులో పార్టీలో సముచిత స్థానాన్ని కల్పించి వారిని గౌరవిస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ ఎన్నికల ఇన్చార్జ్ సలీం మూడో వార్డు కౌన్సిలర్ రాములు మక్తల్ మాగనూరు మండలాల పార్టీ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి ఎల్లారెడ్డి అనుగొండ మాజీ సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి చందాపూర్ అశోక్ కుమార్ గౌడ్ పట్టణ పార్టీ అధ్యక్షుడు జుట్ల చిన్న అనుమంతు జుట్ల శంకర్ ఎలిగండ్ల బాలప్ప ఈశ్వర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం


జగదేవపూర్, మే 8( ప్రజాజ్యోతి):
హస్తం పేదల నేస్తం అని మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని మాజీ సర్పంచ్ భానుప్రకాష్ రావు, ఎంపీటీసీ మంజుల మహేందర్ రెడ్డి అన్నారు. జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామంలో బుధవారం ఉదయం కాంగ్రెస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి అందరికీ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి అందించడం జరిగిందన్నారు. మహిళలకు ఉచిత ఆర్టీసి ప్రయాణం, ప్రతి ఇంటికి జీరో విద్యుత్ బిల్లు, 500 కే గ్యాస్ సిలిండర్ లాంటి తదితర పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వాలు పేద ప్రజలను పట్టించుకోలేదని సంక్షేమ పథకాలు వారి గడప తట్టలేదని వివరించారు. కాంగ్రెస్ అంటే సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలు అందించే పార్టీ అని స్పష్టం చేశారు. లోకసభ ఎన్నికల్లో రాష్ట్రంలో 14 స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఇందిరమ్మ పోటీ చేసి ప్రధాని అయిన గడ్డ మెదక్ నుంచి నేడు కాంగ్రెస్ నుంచి నీలం మధు ముదిరాజ్ నిలబడ్డారని ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి ఓటేసి నీలం మధును గెలిపించే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఇందిరమ్మ స్థానాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకోవడం ఖాయమన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని జిమ్మిక్కులు చేసిన మెదక్ జిల్లా గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి అమలు చేసిన ఆరు గ్యారెంటీ పథకాలపై ఓటర్లకు వివరిస్తున్నారు. ఏ ఇంటికెళ్లిన ఓటర్ల నుంచి మంచి స్పందన లభిస్తుంది. ఎన్నికల సమయం దగ్గర పడ్డ కొద్ది ఎన్నికల ప్రచారపర్వం గ్రామంలో జోరుగా కొనసాగుతుంది. కాంగ్రెస్ కార్యకర్తలు కలిసికట్టుగా గ్రామంలో కలియ తిరుగుతూ కాంగ్రెస్ అభ్యర్థి ఎంపీ అభ్యర్థి నీలం మధుకు ఓటేయాలని అభ్యర్థిస్తున్నారు. కార్యకర్తల ప్రచారానికి ప్రజల నుండి అనూహ్య స్పందన వస్తుందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో



కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల ప్రవీణ్, వెంకట్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, మల్లారెడ్డి, నితీష్ రెడ్డి, బిక్షపతి, రాజు, వెంకట్, వెంకట్ రెడ్డి, చంద్రం, కరుణకర్, నర్సింలు, కుద్దుస్ , కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిగా వెంకట్రామిరెడ్డి గెలుపు తథ్యం

జగదేవపూర్, మే 8(ప్రజాజ్యోతి):
ఉద్యమాల ఖిల్లా మెదక్ జిల్లా గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని, బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు. లోకసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం చాట్లపల్లి, లింగారెడ్డిపల్లి, ధర్మారం గ్రామాలలో బిఆర్ఎస్ నాయకులతో



కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గత తొమ్మిదేళ్ల పరిపాలనలో బిఆర్ఎస్ చేపట్టిన పలు సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రతి ఒక్కరికి అందిస్తూ కారుకు ఓటేసి వెంకట్రామిరెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లా అంటే ఉద్యమాలకు పెట్టింది పేరని తెలంగాణ ఉద్యమం ఈ గడ్డ నుంచి పుట్టుకొచ్చిందని వివరించారు. అలాంటి ఉద్యమాల ఖిల్లాపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి భారీ మెజార్టీతో గెలవబోతుండనజ స్పష్టం చేశారు. మాజీ సీఎం కేసీఆర్ మెదక్ జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేశారని ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టారని వివరించారు. పదేళ్ల పరిపాలనలో పచ్చని మాగాణిగా మారిన తెలంగాణ నేడు ఐదు నెలల కాంగ్రెస్ ప్రభుత్వంలో కరువు కాటకాలతో పల్లెలు దర్శనమిస్తున్నాయన్నారు. ఏ రైతును పలకరించిన ఏ పల్లెను చూసిన కరువు ముచ్చటినే చెప్తున్నారని తెలిపారు. పార్లమెంటులో తెలంగాణ విభజన సమస్యలపై గళం ఎత్తలాంటే బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి ఓటేసి గెలిపించాలని కోరారు. ప్రజా సేవ చేసేందుకు ఉద్యోగం వదిలి రాజకీయాలోకి వచ్చిన మాజీ కలెక్టర్ వెంకట్రామిరెడ్డిని గెలిపించే బాధ్యత మనందరిపై ఉందని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి వెంకట్రామిరెడ్డి తన సొంత ఖర్చులతో జిల్లాలో వంద కోట్లతో పివిఆర్ ట్రస్ట్ ఏర్పాటు చేసి అన్ని వర్గాల్లో పేద ప్రజలకు సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. అలాగే నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఉచిత స్టడీ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. విద్య వైద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టారని, పల్లెల్లో పేద విద్యార్థులకు ఉపాధి కల్పన కోసం వెంకట్రామిరెడ్డి ముందుకు వచ్చారని తెలిపారు. ప్రజాసేవ చేసేందుకు ముందుకు వచ్చిన బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకునే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. గ్రామంలో ప్రజలు కారుకు ఓటు వేసి వెంకట్రామిరెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. గ్రామంలో ఓటర్లు బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి జేజేలు పలుకుతున్నారని తెలిపారు. ప్రతిపక్షాల నేతలు చెప్పే మాటలకు మోసపోతే గోసపడతామని వివరించారు. వారి మాటలు నమ్మి ప్రజాసేవకున్ని దూరం చేసుకోవద్దని కోరారు. కార్యక్రమంలో కొండపోచమ్మ మాజీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ రంగారెడ్డి, ఎంపిటీసిలు కావ్యదర్గయ్య, కవిత, కిరణ్ గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల కో ఆప్షన్ సభ్యుడు ఏక్బాల్, మాజీ సర్పంచ్ లు నరేష్, రాజు, చంద్రం, మాజీ ఉప సర్పంచ్ ఆజాం, నాయకులు నాగరాజు, బాలకిసాన్, మహేష్, లింగం, దేశిరెడ్డి, రాజు, లక్ష్మణ్, రాజు, అంజనేయులు, రవి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మానికి ఆదర్మానికి మధ్య జరుగుతున్న ఎన్నికలు

## కాంగ్రెస్ అవినీతి ఊబిలో కూరుకుపోయింది

## నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్తా

సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి: సిద్దిపేట జిల్లా కేంద్రంలో బుధవారం ఓ ఫంక్షన్ హాల్ లో మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు ,నిజామాబాద్ అర్బన్



ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్తా, రాష్ట్ర నాయకులు చీకోటి ప్రవీణ్ ఆధ్వర్యంలో ఆర్య వైశ్య ప్రతినిధులు బిజెపి పార్టీలో చేరారు . ఈ సందర్భంగా నిజామాబాద్ ఎమ్మెల్యే సూర్యనారాయణ మాట్లాడుతూ ధర్మానికి ఆదర్మానికి మధ్య జరుగుతున్న ఎన్నికలు అన్నారు.మోడీ పదేళ్ల పాలన లో ఎలాంటి అవినీతి లేకుండా, దేశ సమగ్రతే లక్ష్యం గా పని చేస్తుంటే కాంగ్రెస్ అవినీతి ఊబిలో కూరుకుపోయింది.అన్నారు ఒక్కో కార్పొరేషన్ కు 500 నుండి 1000 కోట్లు



ఇవ్వాలని డిమాండ్ చేశారు అమలు కానీ ఆరు గ్యారెంటీ లు అంటూ మోసం చేసి గద్దెనెక్కింది కాంగ్రెస్ పార్టీ అన్నారు . 100 రోజుల్లో అమలు అని చెప్పి ఐదు నెలలు అవుతున్న అమలు కాలేదన్నారు.మెదక్ బిజెపి ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు మాట్లాడుతూ కుటుంబ సభ్యుడిగా ఎప్పుడు అందుబాటులో ఉంటానన్నారు. బిజెపి రాష్ట్ర నాయకులు చీకోటి ప్రవీణ్ మాట్లాడుతూ హిందువుల పై ఎప్పుడు ఏడ్చే వారికి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు . దేశం కోసం ధర్మం కోసం కమలం ను గెలిపించాలి. కుట్రలను ఛేదించాల్సిన అవసరం ఉంది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్ రెడ్డి,తమ్మిశెట్టి వీరేశం, శివ్వ శ్రీనివాస్ ఉప్పల భూపతి, కొర్తివాడ రాజు,ఉప్పల భూపతి, తదితరులు పాల్గొన్నారు

## డీకే అరుణ గెలుపే లక్ష్యంగా శంకరోల్ల రవికుమార్ డోర్ టు డోర్ ప్రచారం

### –పాలమూరు గడ్డపై డీకే అరుణ జండా ఎగరవేసేందుకు ప్రజలు సిద్ధం

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 08 (ప్రజా జ్యోతి):** బిజెపి అభ్యర్థి డీకే అరుణ గెలుపే లక్ష్యంగా ఓబిసి రాష్ట్ర అధికార ప్రతినిధి పార్లమెంటు కోఆర్డినేటర్ శంకరోల్ల రవి కుమార్ డోర్ టు డోర్ ప్రచారం నిర్వహిస్తూ ప్రచారంలో జోరు పెంచారు. బుధవారం నారాయణపేట జిల్లా మాగనూర్ మండలం వర్కూర్ గ్రామంలో బిజెపి అభ్యర్థి డీకే అరుణ గెలుపే లక్ష్యంగా గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని



ఎండగడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలుపరచకుండా మళ్లీ ప్రజలను మోసం చేసేందుకు ఓట్ల కోసం ఎన్నికల ముందు కొద్దిపాటి రైతులకు రైతుబంధు నిధులు వేస్తూ సరికొత్త డ్రామా మొదలుపెట్టిందని కావున ప్రజలు ఎవరు కాంగ్రెస్ నేతలు చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మవద్దని ఈనెల 13న జరిగే ఎన్నికల్లో బిజెపి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి అభ్యర్థి డీకే అరుణ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓబిసి రాష్ట్ర అధికార ప్రతినిధి పార్లమెంటు కోఆర్డినేటర్ శంకరోల్ల రవి కుమార్ బిజెపి నేతలతో కలిసి డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శంకరోల్ల రవికుమార్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామ గ్రామానికి ఇంటింటికి వెళ్తున్న సందర్భంలో భారతీయ జనతా పార్టీకి అశేష స్పందన వస్తుందని మోదీని మరోసారి ప్రధానిగా చూడాలన్న ఆశతో ప్రజలే స్వయంగా ముందుకు వచ్చి ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి తమ ఓటు వేయనున్నట్లు తెలుపుతుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. దేశంలో మార్పు రావాలంటే అది గ్రామాలతోనేనని పెరిగే వృక్షానికి కొమ్మలు ఎంత అవసరమో దేశంలో మార్పు రావాలంటే గ్రామాలే ఆదర్శమన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. పాలమూరు గడ్డపై డీకే అరుణ జెండా ఎగరవేసేందుకు మరోసారి ప్రధానిగా నరేంద్ర మోడీని చూసేందుకు ప్రజలు కంకణబద్ధులై ముందుకు వస్తున్నారని ఆయన అన్నారు. ఇట్టి ప్రచార కార్యక్రమంలో బిజెపి నాయకులు భూత్పూర్ తాజా మాజీ సర్పంచ్ హనుమంతు, జయనంద్ రెడ్డి,మల్లేష్,ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 10న మక్తల్ కు సీఎం రేవంత్ రెడ్డి రాక

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 08 (ప్రజా జ్యోతి):** మహబూబ్ నగర్ జిల్లా పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 10వ తేది శుక్రవారం సాయంత్రం 3



గంటలకు మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి తరపున మక్తల్ లో నిర్వహించే ప్రచార బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి రానున్నట్లు కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు రవికుమార్ తెలిపారు. మక్తల్ పట్టణ కేంద్రంలో జరగనున్న సీఎం రేవంత్ రెడ్డి సభకు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# బిజెపి కి బిఆర్ఎస్ కు ఓటు వేస్తే ప్రజలు ఆగమవుతారు

**-దేశంలో వచ్చేది ఇండియా కూటమి**

**-ప్రైవేటీకరణ వైపు మొగ్గు చూపుతున్న ప్రధాని నరేంద్ర మోడీ**

**-రాజ్యాంగ హక్కులను కాపాడుకోవాలి**

**-మల్లన్న సాగర్ ముంపు గ్రామాల రైతులకు అన్యాయం చేసిన వెంకట్రాంరెడ్డి**

**-కాంగ్రెస్ 6 గ్యారంటీల అమలుతో పెరిగిన ప్రజల ఆదరణ.**

**-అందుబాటులో ఉండే నాయకుడిని ప్రజలు ఆశీర్వదించాలి.**

రాయపోల్ మే 8 (ప్రజా జ్యోతి)

కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున బిజెపి పార్టీలకు ఓట్లు వేస్తే ప్రజలు ఆగమవుతారని. ఆరు గ్యారెంటీలను అమలు చేయడంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి రాష్ట్రంలో ప్రజల ఆదరణ పెరిగిందని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి. మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్. మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్. రాష్ట్ర నాయకులు మామిడి మోహన్ రెడ్డి లతో కలిసి బుధవారం రాయపోల్ మండల కేంద్రంలో నీలం మధుకు పద్ధతిగా రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు గ్యారంటీలు అమలు చేయడం జరిగిందని ఆరవ గ్యారెంటీ రైతు రుణమాఫీ ఆగస్టు 15వ తారీకు లోపల చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల లోపల మహిళలకు ఫ్రీ బస్సు 500కు గ్యాస్ సిలిండర్ గృహ జ్యోతి పథకం కింద ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ ఆరోగ్యశ్రీ 10 లక్షల రూపాయలకు పెంపు తదితర హామీలను అమలు చేయడం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల పక్షాన పనిచేస్తుందని మరోసారి నిరూపించుకున్నామని తెలియజేశారు. టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి ఒక భూ బకాసురుడు అని రైతుల పట్ల ఆయనకు ఉన్న చిన్న చూపు పలు సందర్భాల్లో బయటపడిందని రైతుల భూములు నిర్దాక్షిణ్యంగా గుంజుకొని అరకురా పరిహారాలు ఇచ్చి బెదిరింపులకు గురిచేసి రైతుల ఆత్మహత్యలకు కారనమైన వ్యక్తి అని అలాంటి వ్యక్తికి ఓటు ఓట్లు అడిగే హక్కు లేదని అన్నారు, కల్లబొల్లి మాటలు చెప్పుతూ 100 కోట్లతో ట్రస్టు ఏర్పాటు చేస్తామని చెప్పడం విడ్డూరమని ఆయన ప్రస్తుతం ఎమ్మెల్సీగా పదవిలో ఉన్నారని ఆయన ఇచ్చిన హామీలు ఇప్పుడు కూడా నెరవేర్చవచ్చని అన్నారు. మరో మరో ఐదు సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని కావున ప్రజలకు ఎలాంటి పని జరగాలన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు గెలవాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తప్పెట సుధాకర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య రాయపోల్ మండల అధికార ప్రతినిధి సుంచనకోట కృష్ణ గౌడ్ ప్రధాన కార్యదర్శి ఇప్ప మల్లేశం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తు గారి కిష్టారెడ్డి గడ్డి వెంకటరెడ్డి భాగన్నగారి రాజిరెడ్డి రేకుల లక్ష్మారెడ్డి అనిల్ గౌడ్ యువజన నాయకులు కొంగరి దయాకర్






దుర్గాప్రసాద్ నాయకులుకార్యకర్తలు జిల్లా నాయకులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ త్యాగాలు, యాగాలు చెయ్యలేదు,భోగాలు అనుభవించారు

### ఉద్యమంలో పాల్గొన్నవారు స్థానికులు కాదా?
### అసెంబ్లీ ఎన్నికల్లో డబ్బులు పంచినట్లు రాధాకిషన్ రావు పోలీసుల విచారణలో వెల్లడించారు
### కేసీఆర్ అసెంబ్లీ ఎన్నికల్లో డబ్బులు పంచలేదని వేంకటేశ్వర దేవాలయంలో ప్రమాణం చేయాలి
### మెదక్ బిజెపి ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు

**సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి:** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు మెదక్ బిజెపి ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు.ఈ సందర్భంగా ఆయన మెదక్ జిల్లా కేంద్రంలో



బీఆర్ఎస్ కార్నర్ మీటింగ్ లో తనపై మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు అయన మాట్లాడుతూ కామారెడ్డిలో ఓడి... తెలంగాణలో 17 సీట్లు ఎలా గెలిపిస్తానని ప్రచారం చేస్తున్నావు కేసీఆర్ అని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ డబ్బులు పంచి గెలిచారని ఆరోపించారు .స్వయంగా మాజీ పోలీస్ అధికారి రాధా కిషన్ రావు పోలీసుల విచారణలో వెల్లడించినట్లు గుర్తు చేశారు. ఉద్యమంలో పాల్గొన్న స్థానికులను కాదని, ఎన్ని నోట్ల కట్టలకు ఎంపీ టికెట్ వెంకట్రామిరెడ్డికి అమ్ముకున్నవని కేసీఆర్ ను ప్రశ్నించారు.ఎమ్మెల్సీగా వెంకట్రామిరెడ్డి జిల్లా సమస్యలపై మాట్లాడిన దాఖలాలు లేవన్నారు.ఎంపీగా పార్లమెంట్ కు, ఎమ్మెల్యేగా అసెంబ్లీకి, సీఎంగా సెక్రటేరియట్ కు కేసీఆర్ రాలేదని మండిపడ్డారు.దుబ్బాక అసెంబ్లీ ఎన్నికల్లో డబ్బులు పంచి బిఆర్ఎస్ దుబ్బాక ప్రస్తుత ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గెలిచారని ఆరోపించారు

కేసీఆర్ అసెంబ్లీ ఎన్నికల్లో డబ్బులు పంచలేదని సిద్దిపేట వేంకటేశ్వర దేవాలయంలో ప్రమాణం చేయాలని, ప్రమాణం చేయడానికి తాను సిద్ధమని రఘునందన్ రావు సవాల్ చేశారు. మెదక్ లో బీజేపీ గెలుపు ఖాయమని, కేసీఆర్ కుటుంబం శ్రీ కృష్ణ జన్మస్థానం చేరుకోవడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు విద్యాసాగర్ రావు ఉపాధ్యక్షులు కొత్తపల్లి వేణుగోపాల్, అసెంబ్లీ కన్వీనర్ ఉపేందర్ రావు బిజెపి నాయకులు గోనె మార్కండేయులు, విభీషన్ రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మగోని పద్మ లింగం గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ లో చేరిన బీఆర్ ఎస్ నాయకులు

**మల్కాజిగిరి,మే 8,**

(ప్రజాజ్యోతి): మల్కాజి గిరి డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ నగర్ లో బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయ కులు బుధవారం మాజీ ఎమ్మెల్యే, మల్కాజి గిరి పార్లమెంట్ నియోజక వర్గం ఇన్ ఛార్జ్ మైనంపల్లి హన్మంతరావు ఆధ్వర్యం లో కాంగ్రెస్ పార్టీలో చేరా రు. శ్యామల,సాయినాథ్, బ్రహ్మ, ప్రసాద్, శ్రీని వాస్, బాల,మహేందర్, హరీష్ కుమార్, రాములు గౌడ్, కృష్ణమోహన్, జయ మ్మ, రాజలక్ష్మి, రాజేష్ గౌడ్, సుప్రజ, సులోచన, రమా దేవి, బాలమణి, భాగ్య, చంద్రకళ, ప్రమీల, రూపా రాణి, శారద, శైలజ, మాధవి, జ్యోతితో పాటు సుమారు 100 మంది కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జీఎన్ వీ సతీష్ కుమార్, మల్కా జిగిరి డివిజన్ అధ్యక్షుడు జీడి. సంపత్ గౌడ్, సానాదిశంకర్, యూ త్ అధ్యక్షుడు జీడి.చరణ్ జిత్ గౌడ్, సంతోష్ రాందా స్, కొండగౌడ్, నాగేందర్ గౌడ్,సాయినాథ్ గౌడ్, స య్యద్ మబ్బు,సంజయ్ తదితరులు పాల్గొన్నారు



## పాతబస్తీల్లో నిరంజన్ రెడ్డి ఇంటింటి ప్రచారం

### ప్రచారానికి జనాల నుంచి విశేష ఆదరణ

వనపర్తి జిల్లా ప్రతినిధి, మే08(ప్రజా జ్యోతి): వనపర్తి జిల్లా కేంద్రంలోని 1, 2, 3, 13, 14 వార్డుల్లోని పోచమ్మ గుడి, నడిమిగేరి, రాయిగడ్డ, బ్రహ్మం గారి వీధి,రాంనగర్ కాలనీల్లో మాజి మంత్రి. సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బుధవారం సాయంత్రం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు మద్దతుగా ఆయన ప్రచారం చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో



కాసేపు ముచ్చటించారు. ఈ ప్రచారానికి జనాల నుంచి విశేష ఆదరణ లభించింది.ఈ సారి ఎంపీ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి మద్ధతు ఇస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండే ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ కు మద్దతు ఇవ్వాలని ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి.వాకిటి శ్రీధర్,పార్టీ అధ్యక్షులు రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పరంజ్యోతి, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్, కౌన్సిలర్స్ లక్ష్మినారాయణ, బండారుకృష్ణ, నాగన్న యాదవ్, కంచెరవి, కోప్షన్ సభ్యులు గులాం ఖాదర్ ఖాన్, ఇమ్రాన్, నాయకులు ఉంగ్ల%శీ% తిరుమల్, ప్రేమ్ నాథ్ రెడ్డి, స్టార్ రహీమ్, నందిమల్ల రమేష్, సయ్యద్ జమీల్, సూర్యవంశంగిరి, జోహేబ్ హుస్సేన్, చిట్యాలరాము, ఆరీఫ్,తోటశ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నన్ను దీవించి ఆశీర్వదించినట్టుగా రంజిత్ రెడ్డిని కూడా ఆశీర్వదించండి

### రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**వికారాబాద్ ప్రతినిధి, మే08 (ప్రజా జ్యోతి):** అసెంబ్లీ ఎన్నికల్లో తనను దీవించి ఆశీర్వదించినట్టుగా 13వ తేదీన జరిగే లోక్ సభ



ఎన్నికల్లో గడ్డం రంజిత్ రెడ్డిని దీవించి ఆశీర్వదించాలని వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యుడు, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం వికారాబాద్ మండలంలోని మైలార్ దేవరంపల్లి గ్రామంలో నిర్వహించిన రోడ్ షో కార్నర్ మీటింగ్ లో ఆయన మాట్లాడుతూ, ఎలక్షన్ కోడ్ అనంతరం మైలార్ దేవరంపల్లి గ్రామంలో సిసి రోడ్ల కోసం 200 కోట్ల రూపాయలు మంజూరుకై కృషి చేస్తానని, గ్రామ ప్రజల కోరిక మేరకు గ్రామానికి చెరువు తీసుకువచ్చే కార్యక్రమం చేస్తానని, చుట్టుపక్కల గ్రామాలన్నింటికి ఉపయోగపడేలా మైలార్దేవరం పల్లిలో గ్రామీణ బ్యాంక్, పీహెచ్సి సెంటర్ ను తీసుకువస్తానని అన్నారు. మన ఊరు నియోజకవర్గం ఇంకా అభివృద్ధి చెందాలంటే ఈనెల 13న జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి, ఎల్లారెడ్డి, సామల కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తొగుట లో .. జన నీరాజనం..

### ముఖ్య అతిథిగా మంత్రి కొండ సురేఖ

### భారీగా తరలివచ్చిన మహిళలు

### నీలం మధును గెలిపించి రాహుల్ గాంధీ కి గిఫ్ట్ ఇవ్వాలి

### తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ

**తొగుట మే 08( ప్రజా జ్యోతి )** మంత్రి కొండ సురేఖ కు మెదక్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ దుబ్బాక నియోజకవర్గం తొగుట లో చేపట్టిన ప్రచారానికి జన నీరాజనం పలికారు.ఎంపీ అభ్యర్థి నీలం మధుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ప్రచారం రోడ్ షో కార్యక్రమానికి మహిళలు భారీగా తరలివచ్చారు. దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో తొగుటలో ర్యాలీ, రోడ్ షో నిర్వహించారు. ప్రచార రథంలో మంత్రి కొండ సురేఖ ఎంపీ అభ్యర్థి నీలం మధు అభివాదం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కి మనం ఏమైనా ఇవ్వాలనుకుంటే.. మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధును అత్యధిక మెజారిటీతో గెలిపించి గిఫ్ట్ ఇవ్వాలని తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ . తొగుటలో ఎంపీ అభ్యర్థి నీలం మధు ప్రచారంలో భాగంగా కార్నర్ మీటింగ్ లో . మన దేశం కోసం పోరాడుతున్న రాహుల్ గాంధీ మండుటెండలో దేశమంతా 4500 కిలోమీటర్లు నడిచిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఉత్తర భారతదేశంలో జరిగిన పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ వేవ్ ఉందని ఇంటెలిజెన్స్, సర్వే రిపోర్ట్ లు చెబుతున్నాయని, రాష్ట్రంలో కూడా ఎంపీ స్థానాలు గెలవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ఎలాగైతే దుర్మార్గ పాలనను తుద ముట్టించామో? ఈ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ విజయ ఢంకా ముగించేందుకు శ్రమించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఒకప్పుడు రాజకీయాలు వేరు, ఇప్పటి రాజకీయాలు భిన్నంగా ఉన్నాయని చెప్పారు. బడుగు, బలహీన వర్గాలకు జరిగేలా రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు వెళ్తున్నారని, ఈ క్రమంలోనే బిసి యువనేత నీలం మధు ముదిరాజ్ కు మెదక్ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసే అవకాశం కల్పించారని తెలిపారు. 80శాతం మంది ఉన్నామని, అవకాశాలు ఇవ్వడం లేదని ప్రతిసారి వేదికలపై చెబుతుంటాం, కానీ బీసీ బిడ్డ నీలం మధు రూపంలో అవకాశం వచ్చిందని, అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. ఎంపీ అభ్యర్థి నీలం మధును గెలిపిస్తే పార్లమెంటులో వెనుకబడ్డ జాతుల గొంతుక అయి అభివృద్ధి దోహద పడతాడని పేర్కొన్నారు. రాష్ట్రంలో సిఎం రేవంత్ పాలనలో కాంగ్రెస్ హామీలు అమలుతో పేదలకు మేలు జరిగిందన్నారు. ఎన్నికల తర్వాత దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధికి తన వంతుగా దోహదపడుతానని తెలిపారు. ఎంపీ అభ్యర్థి నీలం మధు మాట్లాడారు. భారత రాజ్యాంగాన్ని మారుస్తామంటున్న బిజెపి కనుక మరోసారి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు, ఉద్యోగాలలో పిల్లల భవిష్యత్తు ఏమవుతుందో? ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని సూచించారు. దేశంలో ప్రైవేటీకరణను ప్రోత్సహిస్తున్న బిజెపి ఈసారి అధికారంలోకి వస్తే ధరలు ఆకాశాన్ని అంటుతాయని తెలిపారు. దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి



రాబోతుందని, ఉపాధి కూలీలందరికీ మంచి రోజులు రాబోతున్నాయన్నారు. ఉపాధి కూలీలందరికీ 365 రోజులు పని కల్పించేందుకు కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. అలాగే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పనకు కూడా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏమిచ్చిందని ప్రశ్నిస్తున్న వారు ఇందిరమ్మ హాయంలో ఇండ్లు, భూములు, పరిశ్రమలు నెలకొల్పి ఉపాధి బాటలు వేసిన విషయాలను గుర్తించుకోవాలన్నారు. అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తోందన్నారు.పార్లమెంట్ ఎన్నికలలో ప్రతి ఒక్కరూ ఆలోచించి ఓటేయాలని సూచించారు. తనను ఎంపీగా గెలిపిస్తే రాష్ట్ర ప్రభుత్వ, ఎంపీ నిధులను తీసుకొచ్చి ఈ ప్రాంత అభివృద్ధికి బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మద్దుల గాల్ రెడ్డి ఎంపీపీ లతా నరేందర్ రెడ్డి మండల అధ్యక్షుడు అంకం స్వామి.కొండల్ రెడ్డి. అన్ని గ్రామాల అధ్యక్షులు పాల్గొన్నారు

# పేదల కష్టాలు తెలిసిన వ్యక్తి వెంకట్రామిరెడ్డి

**ప్రజా జ్యోతి, సిద్దిపేట, కుకునూరు పల్లి :** సమర్ధుడైన మాజీ కలెక్టర్ వెంకట్రామిరెడ్డిని బీఆర్ఎస్ పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థిగా నిలబెట్టడం మన అదృష్టంగా భావించాలని, పేదల కష్టాలు బాధలు తెలిసిన వ్యక్తిగా ఆయన ప్రజలందరికీ న్యాయం చేస్తారని రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవీ రవీందర్, మాత్ పల్లి మాజీ సర్పంచ్ బచ్చలి మహిపాల్ అన్నారు. సిద్దిపేట జిల్లా కుకునూరు పల్లి మండలం మాత్ పల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెంకటరామ్ రెడ్డికి మద్దతుగా బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ కలెక్టర్ వెంకట్రాంరెడ్డి కుమారుడు భరత్ రాజ్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ…బీడీ కార్మికులకు, వృద్ధాప్య పింఛన్ రెండు వందల రూపాయల నుంచీ 2 వేలకు పెంచిన ఘనత బీఆర్ఎస్ కే దక్కుతుందన్నారు. మాత్ పల్లి గ్రామంలో అన్ని సదుపాయాలు ఉన్నాయంటే దానికి కారణం కేసీఆర్ అని.. బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల సమయంలో తప్ప ఏనాడు ఊరి మొహం చూడలేదన్నారు. వెంకట్రామిరెడ్డి ప్రభుత్వ అధికారిగా ఉండి ఈ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేశారని, ఇప్పుడు ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు కాబట్టి ఆయన గెలిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు.

**ట్రస్ట్ ఏర్పాటు చేసి సేవ చేస్తాం : భరత్ రాజ్ రెడ్డి**

వెంకట్ రామ్ రెడ్డి గెలిచిన ఆరు నెలల్లోపు ఫంక్షన్ హాల్ లో నిర్మించి పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఒక్క రూపాయికే అందుబాటులోకి తీసుకొస్తామని, చదువుకునే యువతకు ప్రైవేటు ద్వారా శిక్షణ ఇప్పించి ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తామని వెంకట్రాంరెడ్డి కుమారుడు భరత్ రాజ్ రెడ్డి తెలిపారు. ట్రస్ట్ బాధ్యతలను స్వయంగా పర్యవేక్షిస్తూ తమ కుటుంబ సభ్యులంతా కలిసి పేదలకు సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు దుబ్బాక అసెంబ్లీ ఎన్నికల్లో 100 హామీలు ఇచ్చారని అందులో ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని అందుకే ప్రజలు ఆయనను మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చిత్తుగా ఓడించారని తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి అభివృద్ధి చూపించి ఓట్లు అడగాలి కానీ కులం పేరుతో ఓట్లు అడుగుతున్నారని కాబట్టి ఈ ఎన్నికల్లో వారిని ఓడించాలని ఈ ప్రాంతాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసిన వెంకట్రాంరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు నర్ర జైపాల్ రెడ్డి, ఎన్ ఆర్ ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ మాజీ సభ్యురాలు కోల సద్గుణ, ప్యాక్స్ వైస్ చైర్మన్ పిస్క అమరేందర్, బొబ్బయపల్లి మాజీ సర్పంచ్ కోల శ్రీనివాస్, మంగోల్ మాజీ సర్పంచ్ పుల్లోజు కిరణ్ కుమార్ చారి, మాత్ పల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు కృష్ణ, మసూద్, కరుణాకర్, దమ్మకపల్లి కరుణాకర్, మాజీ ఉపసర్పంచ్ సాయిబాబా, చరణ్ తదితరులు పాల్గొన్నారు.



# మార్పు అంటే ఇదేనా? కాంగ్రెస్ పాలనలో ఏమీ మారలేదు

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

కల్వకుర్తి, మే8 (ప్రజా జ్యోతి):
మార్పు అంటే ఇదేనా? కాంగ్రెస్ పాలనలో ఏమీ మారలేదు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగ ంగా బుధవారం కల్వకుర్తి పట్టణంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఫుడ్ కమిషన్





చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ లతో కలిసి రోడ్ షో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధ్యం కానీ హామీలను ఇచ్చి ,రైతులకు రెండు లక్షల రుణమాఫీ అమలు కాలేదు, రైతుబంధు అమలు కావడం లేదు, కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీలన్నీ గారడీలే! వదిలేసిందంటూ ఘాటుగా విమర్శించారు. టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రైతుబంధు, దళిత బంధు, కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్, కెసిఆర్ కిట్టు రైతు బీమా , సంక్షేమ పథకాలు అమలు ఎన్నో అమలు చేసిన ఘనత కేసిఆర్ కి దక్కుతుందని అన్నారు. రోడ్డు షో సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని మహబూబ్నగర్ చౌరస్తా నుండి హైదరాబాద్ చౌరస్తా వరకు అడుగున పార్టీ శ్రేణులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఘనసాగతం పలికారు. రాబోయే రోజులలో తిరిగి అధికారంలోకి మనమే ఉత్తమని కల్పించారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్యం, మాజీ మార్కెట్ చైర్మన్ విజయ్ గౌడ్, జెడ్పిటిసి విజిత రెడ్డి కల్వకుర్తి నియోజకవర్గ లోని వివిధ మండలాల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీని ఎదుర్కొనే శక్తి ప్రాంతీయ పార్టీలకే ఉంది : కేటీఆర్

## గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ హేమాహేమీలను ఓడించింది బీఆర్ఎస్ పార్టీయే

## బీఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలో మైనారిటీల సంక్షేమానికి రూ. 2300 కోట్లు ఖర్చు చేశాం

## మల్కాజిగిరి లో బీఆర్ఎస్ అభ్యర్థి 'రాగిడి లక్ష్మారెడ్డి'కి మద్దతు ఇచ్చి గెలిపించండి: కేటీఆర్

**మౌలాలి, మే 8, (ప్రజాజ్యోతి):** బీజేపీ ని ఎదుర్కొనే శక్తి ప్రాంతీయ పార్టీలకే ఉందని మాజీమంత్రి, బీఆర్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నిక ల్లో పెద్ద పెద్ద తీస్మార్ ఖాన్ లను ఓడించింది బీఆర్ఎస్ మాత్రమే నని ఆయన వెల్లడించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం





పరిధిలోని మౌలాలి బంజారా ఫంక్షన్ హాల్ (జ్యోతి గార్డెన్)లోఏర్పాటు చేసిన మైనార్టీ కార్యకర్తల సమావేశానికిఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ...కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ ఎస్ ప్రభుత్వం మైనారిటీ ల సంక్షేమానికి ఎంతో కృషి చేసిందన్నారు. మైనారిటీల సంక్షేమానికి గతంలో బీఆర్ఎస్ ప్రభు త్వం రూ 2300 కోట్లు వెచ్చించిదన్నారు. మైనారిటీ డిపార్ట్ మెంట్ ద్వారా మసీదులలో ఇమామ్, మౌసమ్ లకు నెలసరి జీతాలు అంద చేసిన ఘనత కేసీఆర్ కు , బిఆర్ఎస్ ప్రభుత్వానికి చెందుతుందన్నారు.రంజాన్ మాసంలో తోఫా పంపిణీ, ఇఫ్తార్ విందు లు , మసీదుల ముస్తఫా, నిర్వహణకు ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. పేదింటి మైనార్టీ ఆడపిల్లల పెళ్ళి సమయంలో షా-దీముబారక్ పథకం కింద లక్ష రూపాయలు కానుక అందచేసిన ఘనత కేసీఆర్ కే దక్కిందన్నారు. తెలంగా ణ రాష్ట్రం అభివృద్ధి చేయడంతో పాటు ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేశా మని తెలిపారు.మైనారిటీ లు ఆలోచన చేయాల న్నారు. ఈ ఎన్నికల్లో కారు గుర్తు కు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజారి టీతో గెలిపించాలని కోరా రు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనంటూ కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోం దని ఆయన విమర్శిం చారు. 50 రోజులుగా మా చెల్లెలు జైల్లో ఉందని, నిజంగా బీజేపీతో మాకు ఏదైనా దోస్తీ ఉంటే, కవిత జైల్లో ఉ ండేదా? అని ప్రశ్నించారు. అయితే జైల్లో ఉండాలి.. లేదా జేబులో ఉ ండాలన్నది మోదీ విధానమన్నారు. తాము ఒప్పుకోనందునే కవిత, కేజ్రీవాల్, హేమత్సోరేన్ ను జైల్లో పెట్టారని తెలిపారు. 2014,2018 ఎన్నికల్లో బీజేపీని ఓడించింది బీఆర్ఎస్ఐస్ పార్టీయేనని గుర్తు చేశా రు. కాంగ్రెస్ కు ఓటువేస్తే అది ఖచ్చితంగా బీజేపీకి మేలు చేసినట్టేనన్నారు. 542 సీట్లలో కాంగ్రెస్ 300 సీట్లలోనెపోటీ చేస్తుందని,ఇందులో మూడు స్థానాల్లో అల్రెడీ అభ్యర్థులు పారిపోయా రని తెలిపారు. అమేథీలో బీజేపీతో పోటీ పడేందుకు రాహుల్ గాంధీ భయ పడుతున్నారని విమర్శిం చారు. అలాంటి వ్యక్తి ఎన్నికల్లో బీజేపీని ఎదుర్కోగలడా..? అని ప్రశ్నించారు. పదేళ్లలో బీజేపీ దేశంలోని కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో మాత్రం అక్కడి ప్రభుత్వాలను సులభంగా పడగొట్టిందన్నారు. బీజేపీ ని ఎదుర్కొనే శక్తి కాంగ్రెస్ కు ఏ మాత్రం లేదని తేల్చి చెప్పారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించా లని కోరారు. ఈవీఎం మిషన్ లో నమూనా బ్యాలెట్ లో నాలుగో వరుసలో ఉన్న 'కారు' గుర్తుపై మీటా నొక్కి, మీ అమూల్యమైన ఓటు ను బీఆర్ ఎస్ కు వేసి రాగిడి లక్ష్మారెడ్డిని అఖండ మెజా రిటీతో గెలిపించాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ..కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిస్తే మీ అందరికీ అందుబాటులో ఉండి,మీ సమస్యలు పరిష్కారం చేస్తానని తెలిపారు.

### కేటీఆర్ కు...రక్ష కట్టి దీవెనలు...

మౌలాలి కి వచ్చిన కేటీఆర్ కు స్థానిక ముస్లింలు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఘన స్వాగతం పలికారు. తెలంగాణ ఉద్యమ కారుడు, ఉమ్మడి రంగా రెడ్డి జిల్లా మైనారిటీ సెల్ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఉస్మాన్ కేటీఆర్ ముంజేతికి 'ఇమామే జామిన్'(రక్ష ) కట్టారు. కీడు తొలిగి పోయి అన్నింటా విజయం చేకూరాలని,అంతా మంచి జరగాలని కోరుతూ రక్ష కట్టినట్లు ఉస్మాన్ తెలిపారు. సీనియర్ నేత ఎస్ కె బాబా ఆధ్వర్యంలో ఈ సమావేశానికి అధిక సంఖ్యలో మైనారిటీలు ర్యాలీగా తరలి వచ్చి కేటీఆర్ ను ఘనంగా స్వాగతించారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, కార్పొరేటర్లు మేకల సునీ త రాముయాదవ్,శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్, జవ హర్ నగర్ కార్పొరేటర్ మురుగేష్, మల్కాజిగిరి మాజీ కార్పొరేటర్ ఎన్. జగదీష్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్ధం పరుశురాంరెడ్డి, రావుల అంజయ్య, సయ్యద్ ఖలీల్ , భాగ్యానంద్ రావు, మహ్మద్ ఉస్మాన్, తోట నాగేష్, అమీనుద్దీన్, దుంబాల సత్తయ్య, ఎస్ కె బాబా, ఇబ్రహీం,ఉష శ్రీ ఆదినారాయణ, జోగు శ్రీనివాస్, వంశీ ముది రాజ్, జీకే.హనుమంత రావు, మండలి చిన్నా యాదవ్,తులసీ సురేష్, సంతోష్ గుప్తా, గౌలీకర్ శైలేంధర్, దినేష్, రోలెక్స్ గణేష్, నవాబ్, బాలచంద ర్ లతో పాటు ముస్లిం సోదరు లు, మహిళలు, బిఆర్ ఎస్ నాయకులు, కార్యక ర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థులు స్థానికులు కాదు

## ఎంపీ టికెట్ కొరకై బహుజనులను కేసీఆర్ కాళ్ళ దగ్గర తాకట్టు పెట్టిన ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్

## తెలంగాణ ఉద్యమంలో ముందుండి పోరాడిన బీజేపీ

## ఎంపీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి. భరత్ ప్రసాద్ ను గెలిపించండి

## వనపర్తిలో జరిగే హెూం మంత్రి అమిత్ షా బహిరంగ సభ జయప్రదం చేయండి

## మాజీ ఎమ్మెల్సీ కె.జనార్ధన్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్.జక్కా రఘునందన్ రెడ్డి

వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 08(ప్రజా జ్యోతి):
బిఆర్ఎస్,కాంగ్రెస్ నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థులు ఇద్దరు స్థానికులు కాదని.. మల్లు రవి ఖమ్మం నాయకుడని ఎన్నికల్లో కనిపిస్తే. మళ్లీ ఎన్నికల్లో కనబడే మల్లు రవికి ఓటు వేయడం శుద్ధ దండగేనని,ఐపీఎస్ కు రాజీనామా చేసి సిర్పూర్ లో ఇల్లు కట్టుకొని నేను సిర్పూర్ స్థానికుడనని ఎమ్మెల్యే ఎన్నికల్లో పోటీ చేసిన ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ కెసిఆర్ కుటుంబంపై అనేక వ్యక్తిగత ఆరోపణలు చేసి నేడు కేవలం ఎంపీ టికెట్ కొరకై బహుజనులను



కేసీఆర్ కాళ్ళ దగ్గర తాకట్టు పెట్టాడని మాజీ ఎమ్మెల్సీ కె.జనార్ధన్ రెడ్డి,డిసిసిబి డైరెక్టర్.జక్కా రఘునందన్ రెడ్డిలు ఆరోపించారు. ఈనెల 11న వనపర్తి జిల్లా కేంద్రంలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా పర్యటన సభను పురస్కరించుకొని బుధవారం జిల్లా కేంద్రంలో వారు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఉ మ్మడి రాష్ట్రంలో ఒక ఓటు రెండు రాష్ట్రాల పేరిట బిజెపి తీర్మానం చేసిన మొదటి పార్టీ అని,తెలంగాణ ఉద్యమంలో కూడా బిజెపి ముందుండి పోరాడిందని, అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు చేస్తామన్న బిజెపి హామీకి భయపడి కాంగ్రెస్ ప్రవేశపెట్టిన తెలంగాణ బిల్లు 200 మంది బిజెపి ఎంపీల మద్దతుతోనే తెలంగాణ ఏర్పడిందన్నారు.మూడు పర్యాయాలు ఎమ్మెల్యే,మంత్రి,ఎంపీగా అవినీతి మరకలేని సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన పోతుగంటి రాములు కుమారుడైన పోతుగంటి భరత్ ప్రసాద్ అభ్యర్థిత్వాన్ని స్వయంగా ప్రధాని నరేంద్ర మోదే నాగర్ కర్నూల్ బహిరంగ సభ వేదికగా ప్రకటించి భరత్ ప్రసాద్ ను గెలిపించి ఢిల్లీ పంపించాలని ప్రచారం ప్రారంభించారని అన్నారు. ఈ నెల11న పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో జరిగే కేంద్ర హెూంశాఖ మంత్రి.అమిత్ షా బహిరంగ సభతో ప్రచారాన్ని ముగించడానికి వస్తున్నారని అన్నారు.యువరాజు రాహుల్ గాంధీ ఏ విధంగా పీఎం అవుతాడో కాంగ్రెస్ వారికే అర్థం కాక గ్రామాల్లో కాంగ్రెస్ శ్రేణులు కూడా మోడీకి ఓటు వేస్తాం అంటున్నారని కావున భరత్ ప్రసాద్ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ,జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్. లోకనాథ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబి రెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి%డ% మీడియా ఇన్చార్జి పెద్దిరాజు, జిల్లా కోశాధికారి భాస్యెట్టి శ్రీను,ఉపాధ్యక్షుడు బండారు కుమారస్వామి, పార్లమెంట్ కో కన్వీనర్ దాసరాజు ప్రవీణ్,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్,మండల అధ్యక్షులు సంత వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్ మామిడి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం

## -పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి.
## -సంక్షేమ పథకాలను నీరుగారిస్తున్న ప్రభుత్వాన్ని నమ్మొద్దు.
## -ఎంపీటీసీ వడ్ల వాణి పురుషోత్తం.

**నవాబుపేట్ మే 8 (ప్రజా జ్యోతి)** నవాబుపేట్ మండల పరిధిలోని ఏక్ మామిడి గ్రామంలో ఎంపీటీసీ వాణి పురుషోత్తం ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా సాయంత్రం ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులను గడపగడపకు వివరించడం



జరిగిందన్నారు. చేవెళ్ల నియోజకవర్గం ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించడమే మా లక్ష్యముగా ఈరోజు ప్రచారం చేయడం జరుగుతుందన్నారు. దొంగ హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ఇప్పటివరకు ఐదు గ్యారంటీలను నీరుగారిస్తున్నారని అన్నారు. ప్రజలు కేసీఆర్ ఉన్నప్పుడు పరిపాలన ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలిసిన పరిపాలన గమనించి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో దీటైన సమాధానం చెప్పాలని విజ్ఞప్తి చేశారు.

గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీలో ఉండి కేసీఆర్ అందించిన పరిపాలన విధానములో అందరూ సంతోషంగా ఉన్నారు. అన్ని వర్గాల వారికి ఆ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ప్రతి పేదవానికి బడుగు బలహీన వర్గాలకు అందించడం జరిగిందన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ఇప్పటికి ఎన్ని అందినాయి ఇంకా ఎన్ని అందవలసిన ఎన్నికల కోసం వారు చెప్తున్నా వాగ్దానాలు ఏమిటి మీరే గమనించి మన కాసాని జ్ఞానేశ్వర్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పెన్షన్లు కూడా సమయానుకులంగా రావడంలేదని మళ్లీ మన ప్రాంతం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి చెందాలంటే పేదవారికి సంక్షేమ పథకాలు అందాలంటే మన కేసీఆర్ పరిపాలన రావాలన్నారు. అప్పుడే రైతుబంధు పెన్షన్లు సకాలంలో అందరికి వస్తాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో చాకలి నరసింహులు,బట్ట అనంతయ్య, గడ్డం రాజు, శివకుమార్,గడ్డం రాజేందర్, గొర్రె చంద్రశేఖర్, మల్లేశం, రాఘవేందర్, శ్రీహరి,విశాల్, కుమార్,సంపత్,శ్యామ్,చాకలి రమేష్,యాదవ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈ నెల 11న జరిగే అమిత్ షా బహిరంగ సభను విజయవంతం చేయండి

## మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకుడు కే.ఎస్ రత్నం

**వికారాబాద్ ప్రతినిధి, మే 08(ప్రజాజ్యోతి):**
వికారాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీ అనంత పద్మనాభ కళాశాల గ్రౌండ్ లో ఈ నెల 11న ఉదయం 11 గంటలకు నిర్వహించే కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకుడు కేఎస్ రత్నం అన్నారు. బుధవారం ఎస్ఏపి కళాశాల గ్రౌండ్ లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు మాధవ రెడ్డి ఆధ్వర్యంలో 11న కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా వికారాబాద్ వస్తున్న సందర్భంగా విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నరేంద్ర మోడీ నాయకత్వానినే దేశానికి శ్రీరామ రక్ష అని, మోడీ నాయకత్వంను ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు.

నవ సమాజ నిర్మాణం కోసం నరేంద్ర మోడీ దేశానికి, చేవెళ్ల అభివృద్ధికి బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వరరెడ్డి అవసరమన్నారు. 3 లక్షల ఓట్ల మెజార్టీతో బీజేపీ అభ్యర్థి కొండా గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. గతంలో ఎంపీగా ఉన్న కొండా బీజాపూర్ -హైదరాబాద్ హైవే ని మంజూరు చేయించారని రంజిత్ రెడ్డికి పనులు చేయించడం చేతకాదన్నారు. ప్రజలు నీతి, నిజాయితీ కలిగిన కొండా విశ్వేశ్వరరెడ్డిని గెలిపించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థి సంగతి అయితే మరీ దారుణంగా ఉందని బీఆర్ఎస్ అసలు పోటీలోనే లేదన్నారు.

రంజిత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో ఎంపీగా నిలబడితే గెలవలేమనే ఉదేశ్యంతో కాంగ్రెస్ లోకి చేరినట్లు చెప్పారు. కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి చరిత్ర దొంగల చరిత్ర అని, హిందువుల ఆరాధ్య దైవమైన హనుమాన్ గుడిని కూల్చివేసి, దేవుని భూములను ఆక్రమనిచ్చారని, అసైన్డ్ భూములను, కోడిగుడ్ల స్కామ్ లు చేశారని ఆరోపించారు. రంజిత్ రెడ్డి దొంగదారిన గెలవాలని డబ్బుల సంచులతో వచ్చి ఓట్లు కొనే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరు అలెర్ట్ గా ఉండాలన్నారు. బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వరరెడ్డిని గెలిపించిన వెంటనే



హైదరాబాద్- వికారాబాద్,శంకర్ పల్లి- తాండూరు,శంషాబాద్ కడమూర్ మీదుగా 4 లైన్స్ రోడ్లు వేసి జిల్లాకు అనుసంధానం చేస్తారని హామీ ఇచ్చారు. కేంద్ర మంత్రి అమిత్ షా బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వరరెడ్డిని గెలిపించేందుకు బహిరంగ సభలో పాల్గొంటారని దానిని విజయవంతం చేయాలని బీజేపీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోజిల్లా అధ్యక్షుడు మాధవ రెడ్డి, బీజేపీ జిల్లా ప్రభారి కసిరెడ్డి భాస్కర్ రెడ్డి, బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు శివరాజ్, నాయకులు శ్రీకాంత్, పోకల సతీష్, కెపి రాజు, నవీన్, వికారాబాద్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ వడ్ల నందు తదితరులు ఉన్నారు.

# అబద్దాలకోరు బిజెపికి తగిన గుణపాఠం తప్పదు

- -లోక్ సభ ఎన్నికలలో రంజిత్ రెడ్డి గెలుపు ఖాయం
- -కేంద్రంలోని బిజెపి ఓటమే లక్ష్యం
- -పేదవాడి ఆరోగ్యం కోసం 10 లక్షల ఆరోగ్యశ్రీ
- -నిరుద్యోగులకు ఉద్యోగాలు అంటూ కేంద్రం మోసం చేసింది.
- -ఎన్నికల ప్రచారంలో తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు మే 8 ప్రజా జ్యోతి:**
13న జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ళ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపు ఖాయమని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి దీమ వ్యక్తం చేశారు.పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం రోజు తాండూరు మండలం సిరిగిరి పేట్, జిన్గూర్తి, కోటబాస్పల్లి గ్రామాల్లో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రశాంగించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలు దేశ భవిష్యత్తు పై ఆధారపడి ఉన్నాయనేది అందరూ కూడ గ్రహించాల్సిన అవసరం ఉందన్నారు. మతతత్వ పార్టీకి చెందిన బిజెపి మాయ మాటలు చెప్పి ఓట్లు అడగటానికి వస్తున్నారని మతం పేరుతో గుడి పేరుతో ఓట్లు అడిగే వారికి బుద్ది చెప్పే బాధ్యత ఓటర్లందరిపై ఉందని చెప్పారు. అబద్ధాల కోరు బిజెపిని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు బిజెపి ప్రభుత్వంలో నిరుద్యోగం, పేదరికం పెరిగిందని పేర్కొన్నారు.

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటప్రకారం పేద ప్రజలకు 6గ్యారెంటీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు , ఆరోగ్య శ్రీ పథకం ద్వారా రూ 10లక్ష రూపాయల ఉచిత వైద్యం వందించి వెసులుబాటును ముఖ్యమంత్రి కల్పించారు. ఈ నెల 13న జరిగే లోక్ సభ ఎన్నికలలో గడ్డం రంజిత్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. గత బిఆర్ఎస్



ప్రభుత్వం సబండ వర్గాలను మోసం చేసిందన్నారు. పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు దళిత బందు బిసి బందు అంటూ మోసం చేశారన్నారు. ఇందిరమ్మ కమిటీల ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా మూడు వేల ఐదు వందల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతదన్నారు. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉత్తమ్ చంద్ కరణం పురుషోత్తం రావు,డాక్టర్ సంపత్ కుమార్, గుర్రం పల్లి రాం దాస్, శ్రీనివాస్, వెంకటప్ప,ప్రవీణ్ గౌడ్,రాజశేఖర్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

# ఘనంగా ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవ వేడుకలు

**గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మే 08 :** ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవ సందర్భంగా గద్వాల రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బాలసదన్ నందు పండ్లు పంపిణీ చేశారు.రెడ్ క్రాస్ సొసైటీ వ్యవస్థాపకులు హెన్రీ డ్యూనాంట్ జన్మదినము మరియు ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవాన్ని



పురస్కరించుకొని జోగులాంబ గద్వాల జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆహ్వానం మేరకు గద్వాల పట్టణ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్,జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి గంట కవిత హెన్రీ డ్యూనాంట్ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించి,ఆ తర్వాత బాలసుదన్ లోని అనాథ విద్యార్థిని విద్యార్థులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ జి రమేష్, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారి సుధారాణి, రెడ్ క్రాస్ రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ మోహన్ రావు, జిల్లా శిశు సంరక్షక అధికారి నరసింహ,జిల్లా లీగల్ సెల్ అథారిటీ కార్యాలయ అధికారిని శోభ తదితరులు పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక సమావేశంలో ముఖ్య అతిథి గంటా కవిత మాట్లాడుతూ,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ గడిచిన రెండు ప్రపంచ యుద్ధాల తర్వాత, నేడు ప్రపంచవ్యాప్తంగ సామాజిక సేవకు పునరంకితం కావడం ఎంతో అభినందనీయమని,బుధవారం సర్ హెన్రీ డునాంట్ జన్మదిన సందర్భంగా గద్వాలలోని బాలసదన్ నందు అనాథ పిల్లలతో గడిపి,వారికి పండ్లను పంపిణీ చేయడం ఎంతో అభినందనీయమని,రెడ్ క్రాస్ సొసైటీ సేవలు ఇంకా గద్వాల జిల్లాలో పురోగతి చెందాలని, అందుకు తన వంతు సహకారం అందిస్తానని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలోని రెడ్ క్రాస్ సొసైటీ వార్షిక నివేదికను సీనియర్ సివిల్ జడ్జితో పాటు అధికారులకు పంపిణీ చేయడం జరిగింది.

# కాంగ్రెస్ కు అపూర్వ స్పందన..!

- **- అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు..**
- **- డప్పు సప్పుల మధ్య.. ఊరేగింపుల్లో హోరుగా సాగిన ప్రచారం ..**
- **- ఎన్నికల ప్రచారంలో ప్రజల అభిమానం మరువలేనిది**

వనపర్తి జిల్లా ప్రతినిధి, మే08(ప్రజా జ్యోతి): కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అడుగడుగున బ్రహ్మరథం పడుతూ అపూర్వ స్పందన ఇవ్వడం గెలుపుకు



సంకేతమని ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు.బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా వనపర్తి మండలంలోని కడుకుంట్ల,పెద్దగూడెం పలు గ్రామాలలో హోరాహోరీగా ప్రచారం సాగింది. ప్రచారంలో ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 25 వేల ఓట్ల పైచిలుకు మెజార్టీ ప్రజలు గెలిపించాలని, రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలకు చేసే సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టామన్నారు.బడుగు బలహీన వర్గాలకు సమస్యలు,సంక్షేమాలు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు.దేశంలో మోడీ చేసింది ఏమీ లేదని అబద్దాల హామీలతో ప్రజలను మోసం చేశారని అన్నారు.పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవిని భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపించాలని ప్రజలను ఉద్దేశించి సందేశం ఇచ్చారు. దేశంలో రాహుల్ గాంధీ ప్రధాని అయితే భారతదేశం ప్రపంచ పటంలోనే టాప్ జాబితాలో చేరుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు శివసేనారెడ్డి , మాజీ ఎంపీపీ శంకర్ నాయక్,మండల పార్టీ నాయకులు, పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలింగ్ విధులు నిర్వహించే ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### – అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ

**వికారాబాద్ ప్రతినిధి, మే 08(ప్రజాజ్యోతి):** పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని వికారాబాద్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం మేరీ ఏ నాట్ పాఠశాలలో పార్లమెంటరీ ఎన్నికల దృష్ట్యా వికారాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని పోలింగ్ కేంద్రాలు, ఫెసిలిటేషన్ కేంద్రాల్లో తీసుకోవలసిన




జాగ్రత్తలు, సౌకర్యాలపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయ రిటర్నింగ్ అధికారి రాహుల్ శర్మ మాట్లాడుతూ... పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బందికి మౌలిక సౌకర్యాల కల్పనతో పాటు పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు సమకూర్చుకోవాలాన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని పోలింగ్ కేంద్రాల వద్ద టెంట్లు, నీటి సౌకర్యం, వీల్ చైర్ల , నిరంతర విద్యుత్తు , ఫ్యాన్లు ఉండేవిధంగా ఏర్పాట్లను చేపట్టాలన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఫెసిలిటేషన్ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటు వినియోగించుకునేందుకు రెండు రోజుల సమయం పొడిగించడం జరిగిందని, మే నెల 10వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసుకునే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఇప్పటికీ ఓటు వేసుకొని పోస్టల్ బ్యాలెట్ ఓటర్లకు సమాచారాన్ని చేరవేసి ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా ప్రత్యేక చొరవ చూపాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకాదేవి, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి మల్లేశం, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉమేష్, ముఖ్య ప్రణాళిక అధికారి అశోక్, జిల్లా లైబ్రరీ కార్యదర్శి సురేష్ బాబు లతో పాటు సెక్టోరల్ అధికారులు పాల్గొన్నారు.

## నేడు ప్రారంభం కానున్న ఎనర్జీ మిషన్ మెషినరీస్ ఐపీఓ

**హైదరాబాద్, మే 08 (ప్రజా జ్యోతి) :** వివిధ శ్రేణి షీట్ మెటల్ యంత్రాల రూపకల్పన, తయారీలో ప్రముఖ సంస్థ ఐన ఎనర్జీ మిషన్ మెషినరీస్(ఇండియా) లిమిటెడ్ తన ఎస్ఎంఇ పబ్లిక్ ఇష్యూ నుండి రూ.41.15 కోట్ల వరకు సేకరించాలని యోచిస్తున్నట్లు ఆ సంస్థ ప్రతినిధులు బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఎన్ఎస్ఈ ఎమర్జ్ ప్లాట్ఫామ్లో పబ్లిక్ ఇష్యూను ప్రారంభించడానికి కంపెనీ ఆమోదం పొందిందన్నారు. పబ్లిక్ ఇష్యూ మే 9న ప్రారంభమై మే 13న ముగుస్తుందని తెలిపారు. దీని ద్వారా వచ్చిన మొత్తాన్ని గుజరాత్ లోని సనంద్ లో ప్రస్తుతం ఉన్న తయారీ యూనిట్ లో సివిల్ కన్ స్ట్రక్షన్ పనులు, కొత్త ప్లాంట్అండ్ మెషినరీలతో సహా కంపెనీ విస్తరణ ప్రణాళికలకు, వర్కింగ్ క్యాపిటల్ అవసరాలు, సాధారణ కార్పొరేట్ అవసరాలకు నిధులు సమకూర్చడానికి ఉపయోగించ బడుతుందన్నారు. ఈ ఇష్యూకు లీడ్ మేనేజర్ గా హేమ్ సెక్యూరిటీస్ లిమిటెడ్ వ్యవహరిస్తోందని తెలిపారు.



## అక్రమ దందాలు, ఇసుక మాఫియా, ఖాళీ స్థలం కబ్జా, చేసింది ఎవరో తాండూర్ ప్రజలకు తెలుసు: సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్

**బషీరాబాద్ మే 8 ప్రజా జ్యోతి**

పార్లమెంట్ ఎన్నికల సందర్భంలో మంగళవారం రోజు బిఆర్ఎస్ పార్టీ బషీరాబాద్ మండల కేంద్రంలో ప్రచార కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ



సీనియర్ నాయకుడు శ్రీశైల్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిని దొంగ నాయకులని అన్నారు, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నదమ్ములపై అనుచిత వ్యాఖ్యలు చేయడం జరిగింది, ఇట్టి వ్యాఖ్యలు చేసినందుకు బుధవారం రోజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రైస్ మిల్ నందు పత్రికా విలేఖర సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంలో శ్రీశైల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ,సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రాకేష్ మారాజు, శంకర్ రెడ్డి, మాట్లాడుతూ, అక్రమ దందలు చేసింది ఎవరో తాండూర్ ప్రజలకు తెలుసు, మాజీ ఎమ్మెల్యే పైలెట్ కుటుంబం, తాండూర్లో మాఫియా గుంపుగా ఉంది, తాండూర్ నాశనం చేశారు, తాండూర్ ప్రజలు చీదరించుకున్న మీకు సిగ్గు లేదా, ఇసుక దందా చేసింది వాగుల దగ్గర ఉండి ఇసుక ట్రాక్టర్ల వద్ద వసూలు దందా చేసింది మీరు మీ కుటుంబ, తాండూరులో ఖాళీ స్థలం కనబడితే కబ్జా చేసింది, మీ కుటుంబం, బిఆర్ ఎస్ వీడి కాంగ్రెస్లో చేరిన వారిని దొంగ నాయకులు అంటారా, మీపై నమ్మకం లేక మీరు చేసే దందాలు అరాచకాలు చూడలేక పార్టీని వీడుతున్నారు, కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారంటే అభివృద్ధిని చూసి వస్తున్నారని అన్నారు, కాంగ్రెస్లో గెలిచి అక్రమ దందాలు బయటకు రాకుండా ఉండడానికి కాంగ్రెస్ పార్టీని విడి బిఆర్ఎస్ పార్టీలో చేరారు, వసుల రాజాలు ఎవరో ప్రజలకు తెలుసు,అది గమనిస్తున్నారు ఐదు నెలల నుండి ప్రజలు సంతోషంగా జీవిస్తున్నారు

ప్రభుత్వం వచ్చి పరిపాలించింది మూడు నెలలు మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను తప్పకుండా అమలు చేస్తామని, పరిపాలన చూసి ఓర్వలేక ఏం మాట్లాడాలో మతి భ్రమించి మాట్లాడుతున్నారు, మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి గురించి మొయినాబాద్ కేసులోని తెలిసిపోయింది మీరు మీ నాయకులు ఎలాంటి వారు ప్రజలు గ్రహించారు, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులు చేసే పనులను చూసి ఓర్వలేకనే వారిపై అనవసరం మాట్లాడుతున్నారు, వారు ఆర్బిఎల్ ఫ్యాక్టరీ ద్వారా ఇంకా ఎన్నో సంస్థల్లో నిరుద్యోగులకు అవకాశం కల్పించారు, మేమేమిటో మా నిజాయితీ ఏమిటో ప్రజలకు తెలుసు, పోలీసు వ్యవస్థను నాశనం చేసింది మీ ఎమ్మెల్యే, మీ ఎమ్మెల్యే తండ్రి, ఎందరోపై తప్పుడు కేసులు పెట్టారు తాండూరులో లెక్కపెట్టలేము అని అన్నారు, ఎమ్మెల్యే పైన ఎమ్మెల్యే కుటుంబం పైన కాంగ్రెస్ పార్టీ నాయకుల పైన మరొకసారి ఇటువంటి వ్యాఖ్యలు చేసే సహించేది లేదని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో, బషీరాబాద్ మండల్ ఇన్చార్జి సత్యనారాయణ రెడ్డి, వెంకటేష్ మహారాజ్,జి మాధవరెడ్డి,మాణిక్ రెడ్డి నర్సిరెడ్డి,రాజేందర్ రెడ్డి,రాము నాయక్, వివిధ గ్రామాల నుండి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతు సోదరులారా!

### రైతును రక్షించుకుందాం.. దేశాన్ని కాపాడు కుందాం...

### గత 10 సంవత్సరాలలో మోది పాలనలో రైతుల దయనీయ పరిస్థితి.

### 2004 నుంచి 2014 వరకు రైతులకు రుణ మాఫీ చేసిన ఘనత గత కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది

### - పరిగి ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి.

### - తెలంగాణ రైతు రక్షణ సమితి అధ్యక్షులు పాకాల శ్రీహరి రావు.

### - రాష్ట్ర మైనారిటీ సెల్ అధ్యక్షులు ఖాజ ఫకృద్దీన్, రాష్ట్ర బీసీ సంగం వర్కింగ్ ప్రెసిడెంట్ లాల్ కృష్ణ ప్రసాద్.

**పరిగి, మే 08: (ప్రజా జ్యోతి)**

మోది, కేసిఆర్ పాలనలో తెలంగాణ రాష్టంలో దేశంలో రైతుల పరిస్థితి దయానీయంగా వుందని, ప్రజాస్వామ్య మనుగడకే ముప్పు అని, కాంగ్రెస్ పార్టీ వున్నప్పుడు దేశ వ్యాప్తంగా రైతు రుణాల మాపి చేశామని, మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాది హామీ పథకం తెచ్చినామని, సమాచార హక్కు చట్టం, లక్షల ఎకరాల భూములను పేదలకు పంచినం, ఇందిరమ్మ ఇండ్లు కట్టించాం,



కి ఈ ఎన్నికల్లో ఓటు వేయకపోతే ఇక దేశంలో ప్రజలకు రక్షణ లేదని పరిగి ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం పరిగి పట్టణము తని నివాసము లో తెలంగాణ రైతు రక్షణ సమితి అధ్యక్షులు పాకాల శ్రీహరి రావు, రాష్ట మైనారిటీ సెల్ అధ్యక్షులు ఖాజ ఫకృద్దీన్, రాష్ట బీసీ సంగం వర్కింగ్ ప్రెసిడెంట్ లాల్ కృష్ణ ప్రసాద్ తో కలిసి ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాస్వామ్య బద్దంగా కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన రైల్వేలు, బియస్ఎన్ఎల్ అన్నీ ప్రైవేటు పరం చేసి ఎస్సి, ఎస్టీ, బీసీ లకు అగ్రవర్ణ పేదలకు ఉద్యోగాలు రాకుండా రిజర్వేషన్ లు తీసివేసి దేశ సంపాదన 50 మంది బీజేపీ పరివారులకు మోది నాయకత్వంలో పని చేస్తున్న కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం కట్టాబేడుతుందని అన్నారు. ప్రజలారా మన బతుకు దెరువును చూపెట్టే ప్రభుత్వం కావాలి కానీ సున్నితమైన అంశాలను ఆసరా చేసుకొని దేశాన్ని విచ్చిన్నం చేసే బీజేపీ పోవాలని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి రావాలంటే అందరు చేతి గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల పార్లమెంట్ నుంచి రంజిత్ రెడ్డి ని గెలిపించాలని అన్నారు. గతంలో 2004 నుంచి 2014 వరకు యుపిఏ ప్రభుత్వం అధికారంలో మళ్ళీ ఇప్పుడు 2లక్ష ల రైతు రుణాల మాపి చేయబోతున్నాము అని అన్నారు. అనంతరం తెలంగాణ రైతు రక్షణ సమితి అధ్యక్షులు పాకాల శ్రీహరి రావు మాట్లాడుతూ తను గత 25 సంవత్సరాలకు పైగా రైతాంగ అభివృద్ధికి పాటుపడుతున్నానని అన్నారు.

గత 10 సంవత్సరాలల్లో కేంద్రంలో బిజెపి, మరియు రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలనలో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు మంచిగా పండినప్పటికీ దేశవ్యాప్తంగా రైతులు, రైతు కూలీల ఆర్థిక పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నవిదంగా ఉన్నదని అన్నారు. దేశ వ్యాప్తంగా ఒక్క రైతు కూడా తన భార్య, పిల్లల పేరు మీద కనిసం రూ. 10 వేలు కూడా బ్యాంకులో డిపాజిట్ చేసి దాచు కోలేదని, వ్యవసాయం గిట్టు బాటు కాక, బ్యాంకుల నుంచి సరిపోను అప్పులు దొరకక చాలామంది రైతులు బ్యాంకు అప్పులకు తోడు ప్రైవేట్ అప్పుల పాలై వారి సంపాదనలో అధిక భాగం ఇప్పటికి వడ్డీకట్టుతూ దుర్భర జీవితం గడుపుచున్నారని అన్నారు. ఇలాంటి పార్టీలకు మరొక అవకాశం ఇస్తే మన బ్రతుకులు వచ్చే 5 సంవత్సరాల వరకు ఇలాగే గడపవలిసి వస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నారం ఉప సర్పంచ్ కాంగ్రెస్ పార్టీలో చేరిక



**రాజంపేట ప్రజాజ్యోతి మే 08:-** ఎల్లారెడ్డి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం రాజంపేట్ మండలం అన్నారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఉప సర్పంచ్ కిసరి రవీందర్ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో మదన్ మోహన్ గారి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై వారు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. మదన్ మోహన్ గారు వారికి కాంగ్రెస్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రణీత్ రెడ్డి,మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ సుభాష్. నాయక్ ,మాజీ ఎంపీపీ మెగావత్ బసంత, సర్పంచ్ రమేష్ స్రవంతి, రాజు, గ్రామ అధ్యక్షుడు బ్యాతల కిషన్,ఉపాధ్యాయులు భన్యా నాయక్, శ్రీధర్,మెసి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## జుక్కల్ నియోజకవర్గంలోని పలు మండలాల్లో ఎమ్మెల్యే తోటలక్ష్మి కాంతారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



**జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి మే 8** జుక్కల్ నియోజకవర్గం లోని బుధవారం నాడు జుక్కల్ మండలం కౌలాస్ గ్రామం నుండి గ్రామ అధ్యక్షులు గంగా రెడ్డి, అనిత సింగ్, పాకాల వెంకటేష్ గార్ల ఆధ్వర్యంలో గ్రామ మాజీ సర్పంచ్ గొల్ల హనుమన్లు, ఎంపీటీసీ ఉమాకాంత్, హన్మగౌడ్, బలరాం మరియు నాయకులు, కార్యకర్తలు,మహిళలు మరియు యువకులు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. మద్నూర్ మండలం చిన్న ఎక్లార గ్రామానికి చెందిన ఇతర పార్టీల నాయకులు,కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు..మరియు జుక్కల్ మండలం మహ్మదాబాద్ గ్రామంలో మాజీ సర్పంచ్ సాయిలు ఆధ్వర్యంలో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది..పిట్లం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు. ఈ సమావేశంలో గుండె నెమలి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు పిట్లం పీఏస్సీఎస్ డైరెక్టర్ లక్ష్మణ్, చిల్లర్గి గ్రామానికి చెందిన ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఎమ్మెల్యే వీరందరికీ కాంగ్రెస్ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు..పార్లమెంట్ ఎలక్షన్స్ జరుగుతున్న సందర్భంగా ఈ చేరికలు పార్టీలో సరికొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయని ఎమ్మెల్యే అన్నారు. ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు.. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ తగిన ప్రాధాన్యత ఉంటుందని ఈ చేరికల వల్ల కార్యకర్తలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.

# మున్నూరు నరేందర్ బిజెపిలో చేరిక

### – మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అనుచరుడు, మాజీ మార్కెట్ డైరెక్టర్ చేరికతో బీఆర్ఎస్‌కు ఎదురు దెబ్బ



**మహబూబ్ నగర్ మే 8 ( ప్రజా జ్యోతి బ్యూరో )** మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అనుచరుడు, మాజీ మార్కెట్ డైరెక్టర్ బిజెపి పార్టీ లో చేరడంతో మహబూబ్ నగర్ 27 వార్డు లో బీ.ఆర్.ఎస్ కు ఎదురు దెబ్బ తగిలింది. బుధవారం బీజేపి జాతీయ ఉపాధ్యక్షురాలు, పాలమూరు పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి డీకే అరుణ సమక్షంలో మాజీ మార్కెట్ డైరెక్టర్ సీనియర్ నాయకులు మున్నూరు నరేందర్ తన అనుచర గణంతో బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా డీకే అరుణ ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుంచి బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేయడం జరిగిందని అన్నారు. పార్టీలో గుర్తింపు కరువైనందుకే పార్టీని వీడి బిజెపిలో చేరడం జరిగిందని అన్నారు. దేశంలో మోడీ పాలన మరోసారి రావాలని ప్రతి ఒక్కరు కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాచాల మురళి, నిరంజన్, రాచాల మహేష్, శ్రీనివాస్ యాదవ్, ప్రసాద్, కిరణ్, మదన్ మోహన్, భూనయ్య, వీరస్వామి, మహేష్, గాండ్ల రాజు, సురేష్, రాచాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కారు గుర్తుకే ఓటు వేద్దాం మన్నే సిన్నన్న నే గెలుపించుకుందాం





**మహబూబ్ నగర్ మే 8 ( ప్రజా జ్యోతి బ్యూరో )** మహబూబ్ నగర్ జిల్లా హన్వాడ మండలం మునిమోక్షం గ్రామంలో పార్లమెంట్ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డి కి మద్దతుగా మాజీ మంత్రివర్యులు వి శ్రీనివాస్ గౌడ్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 13వ తరీఖున జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించగలని పిలుపు నిచ్చారు. ఎంపి మన్నె శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తనకు ఒక సారి అవకాశం ఇచ్చారని అందుకు మీకందరికీ రుణపడి ఉంటానని ఇప్పుడున్న పరిస్థితుల్లో కాంగ్రెస్ మెడలు వంచి ప్రజలకు సేవ చేసేందుకు తనకు మరోసారి అవకాశమిచ్చి గెలిపిస్తే మన పాలమూరు గళాన్ని పార్లమెంట్ లో వినపించి, మరింత అభివృద్ధి కొనసాగిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, రైతులు, మహిళలు, కార్యకర్తలు పెద్దఎత్తున ప్రచారం లో పాల్గొని మన్నే శ్రీనివాస్ రెడ్డి కి మద్దతు తెలిపారు.

# బిఆర్ఎస్‌తోనే ఇంటింటా సౌభాగ్యం

### – మన్నే శ్రీనివాస్ రెడ్డికి మద్దతుగా నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఇంటింటా ప్రచారం



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మే08:** నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలోని నాగిరెడ్డి పల్లి గ్రామంలో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు.బిఆర్ఎస్ పార్టీ తోనే ఇంటింటికి సౌభాగ్యం సాధ్యమని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి బిఆర్ ఎస్ పార్టీ ఎంతో కృషి చేసిందని మద్దూర్ మండల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు వంచర్ల గోపాల్ అన్నారు.బుధవారం రోజు నాగిరెడ్డి పల్లి గ్రామంలో మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డి,ని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు.కాంగ్రెస్,బిజెపి చెప్పిన అబద్ధపు మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని ప్రచారంలో ప్రజలకు వివరించారు.మే 13న కారు గుర్తుకు ఓటు వేసి మన్నెం శ్రీనివాసరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి,దాసు, కృష్ణయ్య,దశరథ్ గౌడ్,రవి,మొగులప్ప, వంచర్ల వాసు,మాణిక్యప్ప గౌడ్,లక్ష్మయ్య గౌడు,మనోజ్ గౌడ్, చంద్రమౌళి టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కారు గుర్తుకు ఓటు వేయండి

### అడ్డాకుల జడ్పిటిసి రాజశేఖర్ రెడ్డి



**దేవరకద్ర, మే 8 (ప్రజాజ్యోతి)** రానున్న పార్లమెంట్ ఎన్నికలలో నాగర్ కర్నూల్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ను గెలిపించాలని, ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేయాలని అడ్డాకుల జెడ్పిటిసి రాజశేఖర్ రెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని కన్మనూరు, గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 70 సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలనలో, పది సంవత్సరాల బిజెపి పరిపాలనలో, 9 సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రతి ఒక్కరు ఓటు వేయాలని కోరారు. అనంతరం ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు చంద్రమోహన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ అధ్యక్షులు రాఘవేంద్ర సాగర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఈనెల 10వ తేదీ వరకు

# పోస్టల్ బ్యాలట్ గడువు పొడిగింపు



**గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మే 08 :** పార్లమెంటు ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకునే విధంగా మరో రెండు రోజుల పాటు గడువును పొడిగిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ బి.యం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రభుత్వ ఉద్యోగులు ప్రతి ఒక్కరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకొనే విధంగా మరో రెండు రోజుల గడువు పొడిగిస్తున్నట్లు వెల్లడించారు. ఐడిఓసి లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లో ఈ నెల 10వ తేదీ వరకూ పోస్టల్ బ్యాలెట్లు సమర్పించవచ్చని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు అందరు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఇప్పటి వరకు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోని వారు తమ ఓటు హక్కును ఫెసిలిటేషన్ సెంటర్లో ప్రజాస్వామ్య బద్ధంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.గత వారం రోజులుగా కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వ ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఫెసిలిటేషన్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు.

# బిఆర్ఎస్ యువ నాయకుడి జన్మదిన వేడుకలు

– శుభాకాంక్షలు చెప్పిన మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి

– జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బైండ్ల విజయ్ కుమార్



**తాండూర్ మే 8 ప్రజా జ్యోతి:–** బిఆర్ఎస్ యువ నాయకుడు,తాండూర్ మండల ప్రధాన కార్యదర్శి జి రాకేష్ గౌడ్ జన్మదిన వేడుకలు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బైండ్ల విజయకుమార్, వికారాబాద్ జెడ్పిటిసి ప్రమోదిని రెడ్డిలతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. అనంతరం యువ నాయకుడు రాకేష్ గౌడ్ కు కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే రాకేష్ గౌడ్ సొంత గ్రామం చెంగోల్ లో అభిమానులు స్నేహితుల ఆధ్వర్యంలో యువ నాయకుడి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అభిమానులు స్నేహితులు రాకేష్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు చెప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవీందర్ రెడ్డి, మహిళ నాయకురాలు శకుంతల, యువ నాయకులు ప్రశాంత్,ఉమా శంకర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి అందలం అందుకు బిఆర్ఎస్ నిదర్శనం



**యాలాల్ మే 8 ప్రజా జ్యోతి** బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ హయాంలో తెలంగాణ దేశంలోనే రోల్ మోడల్ గా నిలిచిందని తాండూరు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్, మండల మాజీ వైస్ ఎంపీపీ అనంతయ్య ముదిరాజ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని సంగం కుర్దు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించడంతోపాటు. మాడల్ ఈవిఎం లను ఏ విధంగా వినియోగించాలో గ్రామస్తులకు వివరించారు. బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ విజయానికి ప్రతి ఒక్కరూ సహకరించి తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ వల్ల ప్రజలకు ఎలాంటి లబ్ది చేకూరకపోగా కష్టాలను అందించిందన్నారు. ఆరు గ్యారెంటీ అమలుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాక ఏ గ్యారెంటీని కూడా సక్రమంగా అమలు చేయకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు అద్దం పడుతుందన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై బీఆర్ఎస్ జండా ఎగురవేసి తీరుతామన్నారు. రామ మందిరాన్ని అడ్డుపెట్టుకుని వస్తున్నా బిజెపికి ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో... సీనియర్ నాయకులు కార్యకర్తలు, తదితరు పాల్గొన్నారు

# మృతురాలి కుటుంబానికి 5 వేల ఆర్థిక సహాయం



**తాండూర్ మే 8 ప్రజా జ్యోతి:–** తాండూరు మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన ఇట్లాపూర్ బుగ్గమ్మ అనారోగ్యంతో మృతి చెందింది ఇట్టి విషయం తెలుసుకొన్న తాండూర్ మండల బీ ఆర్ ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు ఆర్ సి గౌడ్ మృతురాలి కుటుంబాన్ని ఓదార్చి రూ ఐదువేల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆపత్కాల సమయంలో ఎందరో గుర్తుకొస్తుంటారు కానీ ఆదుకునే వారు అరుదుగా ఉంటారు. కానీ తాండూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన ఆర్ సి గౌడ్ మాత్రం పిలిస్తే పలికే నాయకుడుగా అందరి మనలు పొందుతున్నారు. ఎవరికి ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ భరోసానిస్తున్నారు. ఇట్టి కార్యక్రమంలో కో ఆప్షన్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ శంశోద్దీన్, మాజీ ఉప సర్పంచ్ కాశీనాథ్, ఆర్ సి గౌడ్ యువసేన సభ్యులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

### మోమిన్ పేటలో సమస్యాత్మక

# పోలింగ్ కేంద్రాలను విజిట్ చేసిన డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి



**మోమిన్‌పేట మే 8( ప్రజా జ్యోతి)** మోమిన్ పేట మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను బుధవారం డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన లకు తావు ఇవ్వకుండా పోలీసుల నిఘా ఉండాలని పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి సంఘటనలు తావు ఇవ్వకుండా ముందస్తుగానే చర్యలు తీసుకోవాలని సూచించారు మండల పరిధిలోని సమస్యాత్మకమైన గ్రామాలలో కూడా పోలీసులు ముందస్తుగానే చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో సిఐ ఆంజనేయులు, ఎస్సై అరవింద్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# లోక్ సభ ఎన్నికల్లో బిజెపి నీ ఓడించడమే లక్ష్యం

– ఇండియా కూటమితోనే పేద ప్రజలకు న్యాయం

– కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి విజయం కోసం

– సిపిఎం అండగా ఉంటుంది జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీనివాస్



**తాండూర్ మే 8 ప్రజా జ్యోతి:–** ఈనెల 13న జరిగే లోక్ సభ ఎన్నికలలో బిజెపిని ఓడించడమే లక్ష్యంగా పేద బలహీన బడుగు వర్గాలు పనిచేయాల్సిన అవసరం ఉందని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కె శ్రీనివాస్ ప్రజలకు కోరారు. బుధవారం రోజు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డికి మద్దత్తుగా సిపిఎం ఆధ్వర్యంలో తాండూర్ మండలంలోని వివిధ గ్రామాలల్లో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా సిపిఎం నాయకులు శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు బుగ్గప్ప లు మాట్లాడుతూ ఈనెల 13 జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని పిలుపు నిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాల కాలంలో ప్రజలు చెమటోర్చి సంపాదించిన డబ్బును జిఎస్టి పేరుతో పన్నుల రూపంలో వచ్చిన సంపదను కొద్ది మంది పెట్టుబడుదారులకు కట్టబెడుతూ , బడా వ్యాపారులకు వేలకోట్ల రూపాయల సొమ్మును దోచి పెట్టి బ్యాంకుల్లో ఉన్న అప్పులను రద్దు చేశారని విమర్శించారు. ప్రభుత్వ సెక్టార్ కి సంబంధించిన సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ప్రైవేటీకరణలో రిజర్వేషన్లు రద్దు అవుతాయని కింది స్థాయి ప్రజలకు ఉద్యోగ అవకాశాలెక్కుండా పోతాయనిపేర్కొన్నారు. పార్లమెంట్ లో 400 సీట్లు గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చే ఆలోచనలో బిజెపి ప్రభుత్వం ఉందని , మతం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతు పార్లమెంట్ ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని గుర్తు చేశారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు రాములు, రేణుక, లాలప్ప, కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

### పదవ తరగతి పరీక్ష ఫలితాలలో

# 10 /10 మార్కులు సాధించిన విద్యార్థికి అభినందనలు

– చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జ్ పామేనా భీమ్ భారత్

**నవాబుపేట్ మే 8 (ప్రజాజ్యోతి)** నవాబుపేట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ కుమారుడు శివ శంకర వరప్రసాద్ పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 10/10 మార్కులు సాధించినందుకు చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జ్ పామేనా భీమ్ భారత్ విద్యార్థిని వారి గృహం నందు అభినందించారు. భవిష్యత్తులో విద్యారంగంలో మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని విద్యార్థికి తెలిపారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణ రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు గూడుపల్లి పెంటారెడ్డి, భానూరి ఉపేందర్ రెడ్డి, ఎల్లకొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# కొడంగల్ మున్సిపల్ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ భారీ ర్యాలీ

- బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డితో కలిసి మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి భారీ రోడ్ షో
- కాంగ్రెస్ అభ్యర్థికి 50వేల మెజారిటీ రాకపోతే రాజీనామా చేస్తావా అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సవాల్ విసిరిన మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి





కొడంగల్ మే 8 ప్రజా జ్యోతి న్యూస్ :: లిపార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కొడంగల్ మున్సిపల్ కేంద్రంలో నిర్వహించిన రోడ్డు షోలో పాల్గొన్న మహబూబ్ నగర్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మాజీ స్పోర్ట్స్ చైర్మెన్ వెంకటేశ్వర్ రెడ్డి. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మాట్లాడుతు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 10 సంవత్సరాల కాలంలో తెలంగాణ ను దేశంలోనే నెంబర్ 1 రాష్ట్రం గా తీర్చి దిద్దారు.కొడంగల్ లో మాకు 50 వేల మెజారిటీ వస్తాది అంటున్న రేవంత్ రెడ్డి 50 వేల మెజారిటి రాకపోతే రాజీనామా చేస్తావా అని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సవాలు విసిరారు. కాంగ్రెస్ వచ్చింది కరెంట్ కష్టాలు మొదలయ్యాయి కాంగ్రెస్ వచ్చింది.. రైతులకు కరెంటు నీరు లేక పంటలు ఎండుతున్నాయి. పదేళ్ల కాలంలో కేసీఆర్ గారు కష్టపడి నిర్మించిన తెలంగాణ 5 నెలల్లో ఆగం చేసిన కాంగ్రెస్ పార్టీ ని ఓడించాలి. తెలంగాణ ప్రజల పక్షాన పార్లమెంట్ లో కొట్లాడటానికి కారుగుర్తు ను గెలిపించాలి. అమలు కానీ హామీలు గ్యారంటీ కార్డు లు చూపించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కేసీఆర్ ఇచ్చిన పథకాలను ఇవ్వడానికి చేతనవ్వటం లేదు..అందుకే కేసీఆర్ బి ఆర్ఎస్ పార్టీబలపరిచిన మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఎంపి అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అమలుకాని కానీ హామీలతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తున్నదని,కారుగుర్తు ఓటు వేయాలని కోరారు. లికొడంగల్ యువతకు తన సొంత కంపనిలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని నిరుద్యోగులకు అండగా ఉంటామని యువతకు మాటిస్తూ బ్యాలెట్ నమూనా లో క్రమసంఖ్య 3 పై కారుగుర్తు కు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మధుసూదన్ రావు యాదవ్ , పలు మండలాలకు చెందిన అధ్యక్ష కార్యదర్శులు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజాప్రతినిధులు సహకరించాలి

వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



వికారాబాద్ ప్రతినిధి, మే 08(ప్రజా జ్యోతి): పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి నారాయణరెడ్డి కోరారు. బుధవారం వికారాబాద్ మండల తహసీల్దార్ కార్యాలయ ఆవరణలోని ఈవీఎం గిడ్డంగిలో గల వివి ప్యాట్, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్లను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నియోజకవర్గాల వారీగా కేటాయించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వివిధ నియోజకవర్గాల అవసరాల నిమిత్తం వికారాబాద్ కు 12 బియులు, 14 సియులు, 6 వివి ప్యాట్ లు కేటాయించగా, పరిగి నియోజకవర్గానికి 13 బియులు, 20 సియులు, 14 వివి ప్యాట్ లు, తాండూరు కు 12 బియులు, 19 సియులు, 8 వివి ప్యాట్ లు కేటాయించడం కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా కొడంగల్ నియోజకవర్గానికి 07 బియులు, 11 సియులు, 3 వివి ప్యాట్ ల చొప్పున కేటాయించి ఆయా నియోజకవర్గాలకు సరఫరా చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. వివి ప్యాట్, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ల కేటాయింపు కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, ఈవీఎంల నోడల్ అధికారి సుగుణ భాయ్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ నరసింహారెడ్డి, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రేపటి వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటు వేయవచ్చు

వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

వికారాబాద్ ప్రతినిధి, మే 8(ప్రజాజ్యోతి): పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేందుకు మే 10 వరకు గడువును పొడిగించడం జరిగిందని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం ఫెసిలిటేషన్ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటు ప్రక్రియ మే 8 తేది వరకు ముగుస్తున్నందున, రాష్ట్ర ఎన్నికల కమిషన్ రెండు రోజుల పాటు సమయం పొడిగిస్తూ మే 10 వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసుకునేందుకు అవకాశం కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సదవకాశాన్ని పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కలెక్టర్ సూచించారు.



# ఎక్ మామిడి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం

- పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి
- సంక్షేమ పథకాలను నీరుగారిస్తున్న ప్రభుత్వాన్ని నమ్మొద్దు
- ఎంపీటీసీ వడ్ల వాణి పురుషోత్తం



నవాబుపేట్ మే 8 (ప్రజా జ్యోతి) నవాబుపేట్ మండల పరిధిలోని ఏక్ మామిడి గ్రామంలో ఎంపీటీసీ వాణి పురుషోత్తం ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా సాయంత్రం ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులను గడపగడపకు వివరించడం జరిగిందన్నారు. చేవెళ్ల నియోజకవర్గం ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించడమే మా లక్ష్యముగా ఈరోజు ప్రచారం చేయడం జరుగుతుందన్నారు. దొంగ హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ఇప్పటివరకు ఐదు గ్యారంటీలను నీరుగారిస్తున్నారని అన్నారు. ప్రజలు కేసీఆర్ ఉన్నప్పుడు పరిపాలన ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలిసిన పరిపాలన గమనించి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో దీటైన సమాధానం చెప్పాలని విజ్ఞప్తి చేశారు. గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీలో ఉండి కేసీఆర్ అందించిన పరిపాలన విధానములో అందరూ సంతోషంగా ఉన్నారు. అన్ని వర్గాల వారికి ఆ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ప్రతి పేదవానికి బడుగు బలహీన వర్గాలకు అందించడం జరిగిందన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ఇప్పటికి ఎన్ని అందినాయి ఇంకా ఎన్ని అందవలసిన ఎన్నికల కోసం వారు చెప్పున్నా వాగ్దానాలు ఏమిటి మీరే గమనించి మన కాసాని జ్ఞానేశ్వర్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పెన్షన్లు కూడా సమయానుకులంగా రావడంలేదని మళ్లీ మన ప్రాంతం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి చెందాలంటే పేదవారికి సంక్షేమ పథకాలు అందాలంటే మన కేసీఆర్ పరిపాలన రావాలన్నారు. అప్పుడే రైతుబంధు పెన్షన్లు సకాలంలో అందరికి వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో చాకలి నరసింహులు,బట్ల అనంతయ్య, గడ్డం రాజు, శివకుమార్,గడ్డం రాజేందర్, గౌరె చంద్రశేఖర్,మల్లేశం, రాఘవేందర్,శ్రీహరి,విశాల్, కుమార్,సంపత్,శ్యామ్,చాకలి రమేష్,యాదవ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

వికారాబాద్ జిల్లా ఇంటర్ నోడల్ అధికారి శంకర్ నాయక్



వికారాబాద్ ప్రతినిధి మే 08(ప్రజాజ్యోతి): ఇంటర్మీడియట్ మొదటి విడత అడ్మిషన్ల ప్రక్రియ మే 9 నుండి ప్రారంభమవుతున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి ఎన్. శంకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్ల షెడ్యూల్ ను విడుదల చేయడం జరిగిందన్నారు. అదే విధంగా జూన్ 1 నుండి తరగతులు ప్రారంభమవుతాయని ఆయన తెలిపారు. పదవ తరగతి పాసైన విద్యార్థులు, వారి తల్లి దండ్రులు గమనించాలని ఇంటర్మీడియట్ అడ్మిషన్లు పొందేందుకు సంబంధిత ధ్రువపత్రాలు సిద్ధం చేసుకుని అడ్మిషన్లు పొందాల్సిందిగా ఆయన తెలిపారు.

# మన్నె శ్రీనివాస్ రెడ్డిను భారీ మెజారిటీతో గెలిపించాలి

- బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పెంట నోళ్ళ యాదగిరి
- ఇముల నర్వలో ఇంటింటా విస్తృత ప్రచారం



కొత్తూరు మే 08 (ప్రజా జ్యోతి) పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి ను ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించనున్నారని బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పెంట నోళ్ళ యాదగిరి అన్నారు.కొత్తూరు మండలంలోని ఇముల నర్వలో గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పెంట నోళ్ళ యాదగిరి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమం కోసం గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి సంక్షేమ పథకాలను అమలు చేసిందని గతం టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల కోసం చేసిన సంక్షేమ పథకాలను వివరించగా మహిళలు యువకులు అన్ని వర్గాల ప్రజలు మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వమే రావాలని కోరుతున్నారన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మంచి పనులే టిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తాయని ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి భారి మెజారిటీతో మన్నె శ్రీనివాస్ రెడ్డి ను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో యాదగిరి, పెంట నోళ్ళ గణేష్, ఇంద్రసేనారెడ్డి,టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పోస్టల్ బ్యాలెట్స్‌లో బిజెపిదే హవా: కొండా విశ్వేశ్వర్ రెడ్డి



**శేరిలింగంపల్లి, మే08 (ప్రజాజ్యోతి)::** ప్రభుత్వ ఉద్యోగుల సైతం భారతీయ జనతా పార్టీకి మద్దతు పలుకుతున్నారనీ బిజెపి చేవెళ్ల నియోజకవర్గం అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉదయం స్థానిక సిర్వార్ యాదయ్య ప్లే గ్రౌండ్ లో వాకర్స్ తో కలిసి భారతీయ జనతా పార్టీకి మద్దతు తెలపాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ లో 95% మంది భారతీయ జనతా పార్టీకి ఓటు వేశారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు కూడా కేంద్ర ప్రభుత్వం మంచి స్కీంలను అందించిందని ఆయన గుర్తు చేశారు. ఇదే హవా మే 13న జరగనున్న పోలింగ్‌లోను స్పష్టమవుతుందని ఆయన చెప్పారు. ప్రత్యర్థి పార్టీలు నరేంద్ర మోడీ ముందు నిలవలేక పోతున్నాయని, అందుకని వ్యక్తిగత విమర్శలు తప్పుడు వీడియోలతో ప్రజలను కన్ ఫ్యూజ్ చేస్తున్నాయని కొండా విశ్వేశ్వర్ రెడ్డి విమర్శించారు. తన ప్రత్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి తనను వ్యక్తిగతంగా దూషించడం ద్వారా ఆయనకు ఓటమి భయం తెలియజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం కంటెస్టెడ్ ఎమ్మెల్యే అందేల శ్రీరాములు, బిజెపి ముఖ్య నాయకులు, నాయకులు, కార్యకర్తల. పాల్గొన్నారు.

# పరామర్శ



**సిద్దిపేట(మిరుదొడ్డి) ప్రజాజ్యోతి:** డిబిఎఫ్ నేత పి. శంకర్ ను ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు దేవి రవిందర్ పరామర్శించారు. బుధవారం లింగుపల్లిలో శంకర్‌ను పరామర్శించి శంకర్ తండ్రి రాజయ్య చిత్రపటానికి నివాళులు అర్పించారు. శంకర్ కుటుంబాన్ని పరామర్శించిన వారిలో లచ్చపేట కౌన్సిలర్ బంగారన్న,యంఇఎఫ్ నేత చేబర్తి యాదగిరి దంపతులు తదితరులు వున్నారు.

# బాధిత కుటుంబానికి అండగా ఉంటాం



**తొగుట మే08( ప్రజాజ్యోతి)** తొగుట మండలంలోని వెంకటరావుపేట గ్రామానికి చెందిన వడ్డే యాదయ్య వడ దెబ్బ తాగిలి మరణం చెందడం చాలా బాధాకరం అని మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ గారు వారి కుటుంబానికి ఏళ్ల వేళ తోడు నిలవాలని గ్రామ పార్టీ శ్రేణులకు తెలియజేశారు తన వంతు సహాయంగా 4000 రూపాయలు పార్టీ కార్యకర్తలతో ఆర్థిక సహాయం వారి కుటుంబానికి అందజేశారు కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పాత్కుల లీలాదేవి వెంకటేశం ,గ్రామ పార్టీ అధ్యక్షులు మిద్దె సంతోష్ మండల ఉపాధ్యక్షులు బెజ్జానబోయిన అనిల్ ,ముదిరాజ్ సంఘం నాయకులు అక్కరం సత్తయ్య, ఓలపు నారాయణ, సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాములు,షఫీ,ఆంజనేయులు, కనేష్,నర్సింలు,బాలకృష్ణ,స్వామి చరణ్ పాల్గొన్నారు.

# కేసీఆర్‌కు అండగా నిలవాలి



**తొగుట మే 08 (ప్రజా జ్యోతి)** తెలంగాణ కలను సాకారం చేసి, అభివృద్ధి, సంక్షేమం లో దేశంలోనే ఆదర్శంగా తీర్చి దిద్దిన తెలంగాణ తొలి సిఎం కేసీఆర్ కు అండగా నిలవాలని మండల బీఆర్ఎస్ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పిలుపునిచ్చారు. ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎల్ బంజేరు పల్లి లో ఉపాధి హామీ పనుల వద్ద, వరి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి ఉమ్మడి మెదక్ జిల్లా అడ్డా గా నిలిచిందన్నారు. సిద్దిపేట బిడ్డ కేసీఆర్ తెలంగాణ ఉద్యమానికి జీవం పోశారని, వచ్చిన తెలంగాణ ను..కేసీఆర్ ను నిలబెట్టారని తెలిపారు. కష్ట కాలంలో బీఆర్ఎస్ కు అండగా నిలవాలని కోరారు. కలెక్టర్ గా పరిపాలనా అనుభవం ఉన్న వెంకట్రామరెడ్డి కి ఎంపీ గా అవకాశం కల్పించాలన్నారు.. గెలిచిన నెల రోజుల్లో 100 కోట్లతో ట్రస్టు ఏర్పాటు చేసి. యువకులకు అండగా నిలవడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో ఒక ఫంక్షన్ హాల్ నిర్మించి పేదలకు ఉచితం గా అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు చిలువేరి మల్లారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు సూరంపల్లి స్వామి, బూత్ అధ్యక్షులు అల్వాల గణేష్, నాయకులు బిక్కనూరి శ్రీశైలం, డబ్బికారి పెంటొజీ,మంతూరి రమేష్, ఆనందం, సుతారి రాములు, స్వామి, నర్సింలు, పాల్గొన్నారు.

# గ్లాండ్ ఇన్స్టిట్యూట్ కళాశాలలో పూల్ క్యాంపస్ డ్రైవ్

**శివ్వంపేట ప్రజాజ్యోతి: శివ్వంపేట** మండలంలో కొత్తపేట శివారులో గల గ్లాండ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్స్ కళాశాలలో ఈరోజు పూల్ క్యాంపస్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్లాండ్ ఫార్మా లిమిటెడ్ కంపెనీ హెచ్ఆర్లు మరియు టెక్నికల్ టీం విద్యార్థులకు ఇంటర్వ్యూ నిర్వహించి వారి యొక్క నైపుణ్యత ఆధారంగా వారిని ఉద్యోగాలకు ఎంపిక చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శివసుబ్రమన్యం మాట్లాడుతూ బీఫార్మసీ ఉత్తిర్ణత సాధించిన విద్యార్థులను ప్రతి సంవత్సరము ఫార్మా రంగంలో ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామని, అందులో భాగంగా ఈరోజు పూల్ క్యాంపస్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించామని ఇందులో గ్లాండ్ ఇన్స్టూట్ కలశాల,విష్ణు కాలేజీ,పుల్లరెడ్డి కాలేజీ,గోకరాజు రంగా రాజు కలశాల విద్యార్థులు మొత్తం 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం,ఏ ఓ ఆనంద్,అధ్యాపకులు డాక్టర్ నవీన్, సతీష్ లు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన అమ్మవారి శక్తి పీఠం

## – రంగ సురేష్ గుప్తా,రంగ శ్రీకాంత్ గుప్తా, ఆధ్వర్యంలో అన్నదానం



**శివ్వంపేట ప్రజాజ్యోతి:** శివ్వంపేట మండల కేంద్రంలో నూతనంగా నిర్మితమైన అత్యంగ శక్తి వంతమైన పీఠంలో ఒకటైన బగలాముఖి శక్తిపీఠంలో అమావాస్య సందర్భంగాభక్తులతో కిటకిటలాడింది,దేవాలయ ప్రాంగణం భగలాముఖి నామస్మరణతో మార్మోగింది, సంతోష్ శర్మ ఆధ్వర్యంలో బగలాముఖి ట్రస్ట్ సభ్యుల సహకారంతో భగలాముఖి అమ్మవారికి అభిషేకం విశేష పూజలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు,అమావాస్య కావడంతో ఉదయం నుండి భక్తులతో భగలాముఖి శక్తిపీఠం ప్రాంగణమంతా భక్తులతో సందడిగా కనిపించింది, భగలాముఖి శక్తిపీఠం దేవాలయంవచ్చిన భక్తులకు. జోగిపేట వాస్తవ్యులు రంగ రాములు రంగ చంద్రకళ జ్ఞాపకార్థం రంగ సురేష్ గుప్తా ( జోగిపేట కౌన్సిలర్) గీతమ్మ. రంగ శ్రీకాంత్ గుప్తా జయశ్రీ,చిరంజీవులు సాయిరాం గుప్తా,నవీన్ గుప్తా,శ్రీపాద గుప్తా,రజిత గుప్తా,సహకారంతో వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు,ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పబ్బ మహేష్ గుప్తా,పత్రాల శ్రీనివాస్ గౌడ్,పబ్బ రమేష్ గుప్తా,పద్మా వెంకటేష్,ముద్దగాళ్ల లక్ష్మీ నరసయ్య,భగలాముఖి శక్తిపీఠం భక్తులు పీఎంజి యువసేన సభ్యులు వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,

# కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేష్ శెట్కార్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి

## – మాజీ జెడ్పీటిసి సర్దార్ రాథోడ్





**కంగ్టి, మే 8 (ప్రజాజ్యోతి)** సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన కంగ్టి లో బుధవారం కాంగ్రెస్ నాయకులు మార్కెట్లో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రకాష్ రాథోడ్ , కంగ్టి పిఏసిఎస్ చైర్మన్ మారుతీ రెడ్డి , మాజీ జడ్పీటీసీ సర్దార్ రాథోడ్ ఈ సందర్భంగా మాట్లాడతూ, నారాయణఖేడ్ ప్రాంతానికి చెందిన వ్యక్తి, మంచి మనసున్న నాయకుడు, ప్రజలకు ఎల్ల వేళలా అందుబాటులో ఉండి, నిరంతరం ప్రజల కోసం పాటుపడే వ్యక్తి సురేష్ షెట్కార్ ను భారీ మెజార్టీతో గెలిపించుకోవడం మనందరి బాధ్యత అని ప్రజలను కోరారు. అసెంబ్లీ , పార్లమెంట్ కి చెందిన ఇద్దరు నాయకులు మన నారాయణఖేడ్ ప్రాంతానికి చెందిన వారే కావడం మనమందరం గర్వించాల్సిన విషయమని. సురేష్ షెట్కార్ గెలిపిస్తే నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి , సురేష్ షెట్కార్ ఇద్దరు జోడి ఎడ్ల బండి లాగా మన ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటదని వివరించారు. ఈ కార్యక్రమంలో నగనాథ్ మాస్టర్ , చంద్ర రెడ్డి , శ్రీను , సంతోష్ , గోపాల్ , కుపెందర్ , మొగులప్ప , భూమా రెడ్డి , సంతోష్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ రోడ్ షోకి భారీగా బయలుదేరిన బిఆర్ఎస్ శ్రేణులు



**శివ్వంపేట ప్రజాజ్యోతి:** మెదక్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డికి మద్దతుగా శివ్వంపేట మండలం నుండి భారీగా బయలుదేరిన బిఆర్ఎస్ శ్రేణులు ఈ సందర్భంగా శివంపేట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రమణ గౌడ్ మాట్లాడుతూ శివంపేట మండలం నుండి మహిళలు యువకులు రైతులు సుమారుగా 3000 మంది కెసిఆర్ రోడ్ షో కి బయలుదేరామని తెలిపారు,వారి వెంట బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా ఉన్నారు.

# నరేంద్ర మోడీ మూడోసారి ప్రధాని కావాలి





**అల్లాదుర్గం మే 08 (ప్రజాజ్యోతి)** నరేంద్ర మోడీని మరోసారి ప్రధాని చేసి దేశాన్ని కాపాడాలని జహీరాబాద్ బిజెపి అభ్యర్థి బిబీ పాటిల్ కుమారుడు అభిషేక్ పాటిల్ అన్నారు. అల్లాదుర్గం మండలంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా మందాపురం, చిల్వర్, రాంపూర్, బహిరన్ దిబ్బ, గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ దేశం సస్యశ్యామలంగా ఉండాలన్న, దేశభద్రత ఉండాలన్న మోడీ ప్రధాని కావాలని కోరారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న నరేంద్ర మోడీ వల్లే సాధ్యమని వచ్చే ఎన్నికల్లో జైరాబాద్ ఎంపీ అభ్యర్థి బిబీ పాటిల్ ను భారీ మెజార్టీ గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా మందాపురం విద్యా కమిటీ చైర్మన్ ను బిజెపిలో కి ఆహ్వానించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు బ్రహ్మం. మండల పార్టీ అధ్యక్షులు యాదగిరి.సీనియర్ నాయకులు వరప్రసాద్, కాల రాములు, సాయిలు గౌడ్. నరేష్, జైపాల్. భావరాజు, రవి, తదితరులున్నారు.

# మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం



**జగదేవపూర్, మే 8(ప్రజాజ్యోతి):** మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని గజ్వేల్ కాంగ్రెస్ కంచుకోటగా మారుతుందని డిసిసి అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. జగదేవపూర్ మండలం అలిరాజ్ పేట ఎంపీటీసీ రమ్య రవితో పాటు బిఆర్ఎస్ నాయకులు డిసిసి అధ్యక్షులు నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకసభ ఎన్నికల్లో మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గజ్వేల్ నియోజకవర్గం మళ్లీ కాంగ్రెస్ కంచుకోటగా మారబోతుందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పట్ల ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరడం జరుగుతుందన్నారు. గత తొమ్మిదేళ్ల పరిపాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదని ఆరోపించారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీ బాలేశం గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, ఎంపిటీసి మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు జనార్దన్ రెడ్డి, మల్లేశం, మహేందర్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల ముందు బీఆర్ఎస్‌కు బిగ్ షాక్



**కంగ్టి,మే 8 (ప్రజాజ్యోతి)** సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలంలో పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీ నుండి 200 మంది కాంగ్రెస్ పార్టీ కి చేరారు. బుధవారం రాంతిర్థ్ గ్రామ మాజీ సర్పంచ్ శరణప్ప , సుక్కల్తిర్థ్ ఎంపీటీసీ నెహ్రూ నాయక్ , నాగూర్- బి గ్రామానికి కళ్యాణ్ రావు పటేల్ , పర్వతప్ప , బసప్ప , ధనరాజ్ , సంతోష్ , దినేష్ , కిషన్ , గణపతి తదితరులు జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్ , ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి , నాగేష్ షెట్కార్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి కాంగ్రెస్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా సురేష్ షెట్కార్ , ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి , మాట్లాడుతూ%ొ%లోక్ సభ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం బిఆర్ఎస్ పార్టీ నుండి మాజీ సర్పంచులు , వార్డ్ మెంబర్ సిన్సియర్ నాయకులు , సుమారు 300 మంది సభ్యులు బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లోకి రావటం జరిగింది తెలిపారు. అనంతరం పార్టీ లో చెరికైనా వారు మాట్లాడుతూ%ొ%లోక్ సభ ఎన్నికల్లో భాగంగా మా వంతు కృషి చెస్తు,కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ అభ్యర్థి ని గెలిపిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్లాల ఓదెలు వివిధ గ్రామాల సర్పంచులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు మద్దతుగా ఇంటింటి ప్రచారం



**నంగునూరు ప్రజాజ్యోతి :** నంగునూరు మండలం మైసంపల్లి గ్రామంలో బుధవారం మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి ముత్యాల యాదగిరి గ్రామ శాఖ అధ్యక్షులు చిక్కుడు వెంకటేష్ పి.తిరుమతి, యం.అశోక్.బి.శేఖర్. ఎ.బాబు.బి.యాదగిరి. పియాదయ్యబి.లింగం అర్.స్వామి టి.రాజు ఎన్.సతీష్ రెడ్డి బి.తిరుమతి శేఖర్ తేలు యాదయ్య సి.హెచ్.మనోహార్.నవీన్, చింటు పాల్గొన్నారు

# బిజెపి అభ్యర్థి రఘునందన్ రావును భారీ మెజార్టీతో గెలిపించాలి

**నంగునూరు ప్రజా జ్యోతి:** మెదక్ బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు మద్దతుగా బుధవారం నంగునూరు మండలంలోని పలు గ్రామలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు బిజెపి నాయకులు వాసర యాదమల్లు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి, బిఆర్ఎస్ పార్టీ గద్దె దించడం ఖాయం



**చిన్నకోడూర్ , మే 8 ( ప్రజా జ్యోతి):** చెర్లంకిరెడ్డిపల్లి, అనంతసాగర్, మల్లారం గ్రామల్లో డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో నీలం మధు గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ అమూల్యమైన ఓటు నీలం మధు కు ఓటు వేసి మీరందరూ గెలిపించాలి. రానున్న రోజులలో బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి గా నీలం మధు అండగా ఉంటాడని అన్నారు.కార్యక్రమం లో మండల అధ్యక్షులు మీసం మహేందర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉడుత జయంత్, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా మండల కోర్డింటర్ వర్కోల్ మహేష్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నముండ్ల వినోద్ ,సీనియర్ నాయకులు పొన్నాల రాజేష్, శ్రీనివాస్ రెడ్డి, చంద్ పాషా, నక్క రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు దుగ్యని వెంకటయ్య, ఉప అధ్యక్షులు సింగిరాల రాజు, ప్రధాన కార్యదర్శి గాలిపెల్లి నర్సయ్య, యూత్ కాంగ్రెస్, గ్రామ అధ్యక్షులు గాలిపెల్లి ఆనంద్, ఉప అధ్యక్షులు చింతల రాజు నాయకులు గొల్లపలి శ్రీనివాస్, గడ్డం మంజు, బైరోజు రమేష్, సుమన్ అనంతసాగర్ గ్రామ శాఖ అధ్యక్షులు మెట్ల అజయ్, ఉప అధ్యక్షులు సంపత్ పాల్గొన్నారు.

# మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

- కెసిఆర్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలను అందించిన ఘనత కెసిఆర్ ప్రభుత్వం
- ఇంటింటి ప్రచారం నిర్వహించిన రాయపోల్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ
- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు హనుమండ్ల రాజిరెడ్డి
- గ్రామ కమిటీ అధ్యక్షులు బాల్ నర్సు బుజ్జి



**రాయపోల్ మే 8 (ప్రజా జ్యోతి)** తెలంగాణ కలను సాకారం చేసి, అభివృద్ధి, సంక్షేమం లో దేశంలోనే ఆదర్శంగా తీర్చి దిద్దిన తెలంగాణ తొలి సిఎం కేసీఆర్ కు అండగా నిలవాలని మండల బీఆర్ఎస్ అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ పిలుపునిచ్చారు. ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్తపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం తో పాటు ఉపాధి హామీ పనుల వద్ద, వరి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి ఉమ్మడి మెదక్ జిల్లా అడ్డా గా నిలిచిందన్నారు. సిద్దిపేట బిడ్డ కేసీఆర్ తెలంగాణ ఉద్యమానికి జీవం పోశారని, వచ్చిన తెలంగాణ ను.కేసీఆర్ ను నిలబెట్టారని తెలిపారు. కష్ట కాలంలో బీఆర్ఎస్ కు అండగా నిలవాలని కోరారు. కలెక్టర్ గా పరిపాలనా అనుభవం ఉన్న వెంకట్రామరెడ్డి కి ఎంపీ గా అవకాశం కల్పించాలన్నారు గెలిచిన నెల రోజుల్లో 100 కోట్లతో ట్రస్టు ఏర్పాటు చేసి.యువకులకు అండగా నిలవడం జరుగుతుందన్నారు.నియోజకవర్గంలో ఒక ఫంక్షన్ హాల్ నిర్మించి పేదలకు ఉచితం గా అందించడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర యువజన నాయకులు అనుమండ్ల రాజిరెడ్డి రాయపోల్ మండల ఉపాధ్యక్షులు కర్నాల సత్యనారాయణ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాదాస్ నవీన్ గౌడ్ మల్లేశం మంతురు యాదగిరి గౌడ్ నాంసాని రాజనర్స్ సుంచనకోట మహేష్ రాజారాం మల్లేష్ డాక్టర్ మల్లేశం మధు కొత్తపల్లి గ్రామ అధ్యక్షుడు బుజ్జి బాల్ నర్స్ కొత్తపల్లి గ్రామ బిఆర్ఎస్ నాయకులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం పై రైతులకు అవగాహన సదస్సు

**చిన్నకోడూర్ ,మే 8 (ప్రజా జ్యోతి):** అనంతసాగర్ గ్రామంలో డిటిఎఫ్ - జై కిసాన్ తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం తోట ఫౌండేషన్ ఆద్వర్యంలో రైతులకు ప్రకృతి వ్యవసాయం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు నేచర్ ఫార్మింగ్ అవార్డు గ్రహీత సిద్దిరాములు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం పట్ల రైతులకు అవగాహన కల్పించారు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చామకూర విజయ లింగం, ఎంపిటిసి సరిత పరుశరాములు,డిటిఎఫ్ ఇండియా అధ్యక్షులు మట్ట రాజేశ్వర్ రెడ్డి,డిటిఎఫ్ ,జై కిసాన్ అధ్యక్షులు పాటి నరేందర్ రెడ్డి, డిటిఎఫ్ సెక్రటరీ వినీల్, పల్లెర్ల తిరుపతి, ఏ ఈ ఓ సుస్మిత, రైతులు లక్మయ్య,చందు, వెంకటేశ్, కిషన్,చంద్రం, రాజయ్య, శివయ్య ,రాజు పాల్గొన్నారు.



# గజ్వేల్‌కు చేరుకున్న 100కిలోల భద్రాచల ముత్యాల తలంబ్రాలు

- ప్రత్యేక పూజలు నిర్వహించిన రామకోటి రామరాజు
- లక్ష మంది భక్తులకు పంపినే సంస్థ లక్ష్యం



**రాయపోల్ మే 8 (ప్రజా జ్యోతి)** భద్రాచల దేవస్థానం వారు శ్రీరామకోటి భక్త సమాజానికి అందించిన 100కిలోల ముత్యాల తలంబ్రాలు బుధవారం నాడు గజ్వేల్‌కు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ముత్యాల తలంబ్రాలకు అద్దాల మందిరం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు గారు. ముత్యాల తలంబ్రాలను రామకోటి రామరాజు దంపతులు ఇద్దరు భక్తులకు ఇవ్వనికి ప్యాకెట్లుగా తయారుచేశారు. అంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ, గ్రామానా రామకోటి సంస్థ నిర్వహించిన గోటి తలంబ్రాల కార్యక్రమంలో భక్తి శ్రద్ధలతో లక్షల మంది భక్తులు పాల్గొన్నారు. వారందరికీ తిరిగి ముత్యాల తలంబ్రాలు అందించే భాద్యత రామకోటి సంస్థకు ఉందన్నారు. గత 25 సంవత్సరాల నుండి నేను చేస్తున్న సేవను గుర్తించి భద్రాచలం నిర్వహించే ప్రతి కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఇచ్చి మరో భక్త రామదాసుగా కీర్తించి సన్మానించడం జీవితంలో మర్చిపోలేనన్నారు.

# 6 గ్యారంటీలను కచ్చితంగా అమలు చేస్తాం

- కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించండి
- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి:** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నీలం మధు గెలుపు పక్కా అని ధీమా వ్యక్తం చేశారు. ఎలక్షన్ పూర్తికాగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామన్నారు పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలోని ప్రతి సమస్యలపై నీలంమధుకు అవగహాన ఉందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలే అయిన ఇచ్చిన హామీలను నెరవేర్చుతు, అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తు న్నామన్నారు. రైతుబంధును కొనసాగిస్తున్నామన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో కులగణన చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ,, పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, బొమ్మల యాదగిరి, పూజల గోపి, కలిముద్దీన్, మార్క సతీష్ ,తదితరులు పాల్గొన్నారు.

# వాణినగర్‌లో బీజేపీ నాయకుల ప్రచారం



**మల్కాజిగిరి, మే 8, (ప్రజా జ్యోతి):** మల్కాజిగిరి పార్ల మెంట్ నియోజక వర్గం బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ను భారీ మెజా రిటీతో గెలిపించాలని కోరుతూ బుధవారం బీజేపీ మేడ్చల్ మల్కాజి గిరి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో గౌతం నగర్ డివిజన్ పరిధిలోని వాణి నగర్ లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఇంటి ఇంటికి వెళ్ళి కమ లం పువ్వు గుర్తుపై మీ పవిత్రమైన ఓటు వేసి బిజెపి మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ను ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో జరి గిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాల ను వివరిస్తూ, ఆ పార్టీ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు లక్ష్మణ్, గణేష్,తేజ, చందు, ధన్ రాజ్, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలలో కాసాని జ్ఞానేశ్వర్‌ని గెలిపించుకుందాం

- జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్

**వికారాబాద్ ప్రతినిధి,మే 08(ప్రజా జ్యోతి):** పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజారిటీతో గెలిపించు కుందామని వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పార్టీ శ్రేణులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని శివరాం నగర్ కాలనీలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా అందరిని కలుస్తూ బ్యాలెట్ బాక్స్ లోని కారు గుర్తు (సీరియల్ నెంబర్ ఒకటి)పై నొక్కి చేవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ని భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, ఏఎంసి మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కౌన్సిలర్లు అనంత్ రెడ్డి, గోపాల్, రాములు, కృష్ణా రెడ్డి, కొండేటి కృష్ణ, సీనియర్ నాయకులు మేక చంద్ర శేఖర్ రెడ్డి, దేవదాస్, దత్తు, గోపి, మల్లేష్, మల్లికార్జున్, కిషోర్, యూత్ అధ్యక్షుడు గిరీష్ కొఠారి, బాలు, బాసిబ్, సోహెల్ రాము తదితరులు పాల్గొన్నారు.



# వినాయక్‌నగర్‌లో జోరుగా 'బీజేపీ' ఎన్నికల ప్రచారం

- నరేంద్రమోడీతోనే అభివృద్ధి సాధ్యం : కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మీ





**మౌలాలి, మే 8, (ప్రజా జ్యోతి):** ప్రధాని నరేంద్ర మోడీతోనే దేశాభివృద్ధి సాధ్యమని వినాయక్ నగర్ డివిజన్ కార్పోరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అన్నా రు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆమె డివిజన్ పరిధిలోని శివ సాయినగర్, రేణుకానగ ర్, వినోభానగర్ తదితర ప్రాంతాల్లో ఇంటింటి ప్రచా రం నిర్వహించారు. పదేళ్ళ పాలనలో ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకా లను ఆమె ప్రజలకు వివరించారు. మీరంతా మరోసారి 'కమలంపువ్వు' గుర్తుకు ఓటు వేసి మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ ను భారీ మెజారిటీతో గెలిపించి, నరేంద్ర మోడీ ప్రధాని కావడానికి సహక రించాలని కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీజేపీ నాయకు లు, కార్యకర్తలు పాల్గొన్నా రు.

# 'ఈటల' గెలుపు కోసం బీజేపీ నాయకుల విస్తృత ప్రచారం



**మౌలాలి, మే 8, (ప్రజాజ్యోతి):** ఈ నెల 13వ తేదీన జరగబోయే మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తు కు ఓటు వేసి బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ను గెలిపించాలని ఆ పార్టీ సీనియర్ నేత మేకల మోహన్ యాదవ్ కోరారు. బుధవారం ఆయన మౌలాలి డివిజన్ పరిధిలోని ద్వారకామయి కాలనీ, విఘ్నేశ్వర కాలనీ, మొగల్ కాలనీలలో ఇంటి ఇంటి ప్రచారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మధు, రాజు, మహేష్ యాదవ్, మేకల దీప్తి, అర్చన, ప్రవళిక, నిఖిల్ యాదవ్, శేఖర్, హర్షిత్, సురేష్ తదితరు లు పాల్గొన్నారు.



# హామీలు నెరవేర్చిన ఘనత 'కాంగ్రెస్' ప్రభుత్వానిదే : పోతుల వినోద్ యాదవ్

**మౌలాలి, మే 8 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్ర జలకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన నాలుగు నెలలోనే నెరవేర్చిందని ఈ ఘనత సీఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని ఆ పార్టీ మౌలా లి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ అన్నారు. బుధవారం ఆయన మౌలాలి డివిజన్ పరిధిలోని చందాబాగ్, ఎస్పీ నగర్ , ప్రగతి నగర్ గాయత్రీ నగర్ ఎంజె కాలనీలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇల్లు ఇల్లు తిరుగుతూ 'హస్తం' గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్య ర్థిని సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్య ర్థించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ఇచ్చిన హామీ మేరకు ఇప్పటి వరకూ ఐదు హామీలను అమలు చేసిందన్నారు. ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎఎన్నికలలో ప్రతి ఒక్కరూకాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని సునీత మహేందర్ రెడ్డిని గెలిపించడం కోసం స్వచ్ఛందంగా తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఫరూక్, దేవసహాయం, గడ్డం. సత్యనారాయణ,మొహముదా బేగం, షేక్ జాన్ బీ, సలీమ్, వెంకటేష్, ఉస్మాన్, మందభాస్కర్ షకీల్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 08 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు రైతు భరోసా అందజేసిన సందర్భంగా మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు మక్తల్ టౌన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పట్టణంలో కాంగ్రెస్ శ్రేణులు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ రైతుల సంక్షేమం కోసం వంద శాతం కృషి చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆగస్టు 15వ తేదీలోగా రెండు లక్షల రుణమాఫీ కచ్చితంగా పూర్తి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి రైతులకు భరోసా కల్పించారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు అయ్యి ఐదు నెలలు గడవలేదు కానీ పదేళ్లు దేశంలో బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీల పాలనలో రాష్ట్రానికి ఒరగబెట్టింది ఏమీ లేదు కానీ ప్రభుత్వ ఏర్పాటయి ఐదు నెలలు పూర్తికాకముందే రాష్ట్ర ప్రభుత్వం పై నిందలు వేయడం మొదలుపెట్టారని కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన కొద్ది రోజుల్లోనే సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను రాష్ట్రంలో అమలు పరచడం జరిగిందన్నారు. కావున ప్రజలు ఎవరూ కూడా మాయమాటలు చెప్పే బిజెపి,బిఆర్ఎస్ పార్టీల మాటలు నమ్మవద్దని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘ నాయకులు,ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు,బూత్ కమిటీ సమన్వయకర్తలు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మద్యం, డబ్బు తరలింపుపై పోలీసుల నిఘా

– తనిఖీల్లో రూ.4లక్షల38వేల 500 నగదు, 166లీటర్ల మద్యం స్వాధీనం





**వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 08(ప్రజా జ్యోతి):** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు డబ్బు, మద్యం తరలింపుపై గట్టి నిఘా పెట్టారు.ఎక్కడికక్కడ వాహన తనిఖీల నిర్వహిస్తున్నారు.డబ్బు,మద్యం,ఇతర తరలింపు పై ఉక్కుపాదం మోపుతున్నారు.బుధవారం జిల్లాలో జరిపిన వాహన తనిఖీల్లో రూ.4 లక్షల 38,500ల నగదు ,166 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు. వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 21 లీటర్ల మద్యం,పెద్దమందడి పోలీస్ స్టేషన్ పరిధిలో రూ.55,000లు , చిన్నంబాయి పోలీస్ స్టేషన్ పరిధిలో రూ.70,500, ఘన పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 99 లీటర్ల మద్యం, కొత్తకోట పోలీస్ స్టేషన్ పరిధిలో రూ.72,000,ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో రూ.1,41,000లు, పెబ్బేరు పోలీస్ స్టేషన్ పరిధిలో రూ.లక్ష నగదు ,46 లీటర్ల మద్యం పట్టుకొని అనుమతి పత్రాలు లేనందున సీజ్ చేశారు.వనపర్తి జిల్లాలో మెంత్తం రూ.4,38,500ల నగదు,166 లీటర్ల మద్యం పట్టుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేశామని, నగదు, మద్యంపై ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉంటుందని, మోడల్ కోడ్ అమలులోకి వచ్చినందున ప్రజలు రూ.50వేల రూపాయల నగదు కంటే ఎక్కువ మొత్తంలో తీసుకెళ్లే వారు పెద్ద మొత్తంలో బంగారం, ఇతర వస్తువులను తీసుకెళ్లేవారు ఆధారాలను చూపాలని తెలిపారు.లేని యెడల నగదు, ఇతర వస్తువులు, బంగారం ఆభరణాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఎన్నికలను స్వేచ్ఛ మరియు నిష్పక్షపాతముగా నిర్వహించడమే లక్ష్యంగా వనపర్తి జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తున్నదని తెలియజేశారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజాప్రతినిధులు సహకరించాలి

వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

**వికారాబాద్ ప్రతినిధి, మే 08(ప్రజా జ్యోతి):** పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి నారాయణరెడ్డి కోరారు. బుధవారం వికారాబాద్ మండల తహసీల్దార్ కార్యాలయ ఆవరణలోని ఈవీఎంల గిడ్డంగిలో గల వివి ప్యాట్, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్లను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నియోజకవర్గాల వారీగా కేటాయించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వివిధ నియోజకవర్గాల అవసరాల నిమిత్తం వికారాబాద్ కు 12 బియులు, 14 సియులు, 6 వివి ప్యాట్ లు కేటాయించగా, పరిగి నియోజకవర్గానికి 13 బియులు, 20 సియులు, 14 వివి ప్యాట్ లు, తాండూరు కు 12 బియులు, 19 సియులు, 8 వివి ప్యాట్ లు కేటాయించడం కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా కొడంగల్ నియోజకవర్గానికి 07 బియులు, 11 సియులు, 3 వివి ప్యాట్ ల చొప్పున కేటాయించి ఆయా నియోజకవర్గాలకు సరఫరా చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. వివి ప్యాట్, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ల కేటాయింపు కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, ఈవీఎంల నోడల్ అధికారి సుగుణ భాయ్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ నరసింహారెడ్డి, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



## లోక్ సభ ఎన్నికల్లో బిజెపి నీ ఓడించడమే లక్ష్యం

– ఇండియా కూటమితోనే పేద ప్రజలకు న్యాయం

– కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి విజయం కోసం

– సిపిఎం అండగా ఉంటుంది – జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీనివాస్



**తాండూర్ మే 8 ప్రజా జ్యోతి:–** ఈనెల 13న జరిగే లోక్ సభ ఎన్నికలలో బిజెపిని ఓడించడమే లక్ష్యంగా పేద బలహీన బడుగు వర్గాలు పనిచేయాల్సిన అవసరం ఉందని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే శ్రీనివాస్ ప్రజలకు కోరారు. బుధవారం రోజు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డికి మద్దత్తుగా సిపిఎం ఆధ్వర్యంలో తాండూర్ మండలంలోని వివిధ గ్రామాలల్లో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా సిపిఎం నాయకులు శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు బుగ్గప్ప లు మాట్లాడుతూ ఈనెల 13 జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని పిలుపు నిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాల కాలంలో ప్రజలు చెమటోర్చి సంపాదించిన డబ్బును జిఎస్టి పేరుతో పన్నుల రూపంలో వచ్చిన సంపదను కొద్ది మంది పెట్టుబడుదారులకు కట్టబెడుతూ , బడా వ్యాపారులకు వేలకోట్ల రూపాయల సొమ్మును దోచి పెట్టి బ్యాంకుల్లో ఉన్న అప్పులను రద్దు చేశారని విమర్శించారు. ప్రభుత్వ సెక్టార్ కి సంబంధించిన సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ప్రైవేటీకరణలో రిజర్వేషన్లు రద్దు అవుతాయని కింది స్థాయి ప్రజలకు ఉద్యోగ అవకాశాల్లేకుండా పోతాయనిపేర్కొన్నారు. పార్లమెంట్ లో 400 సీట్లు గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చే ఆలోచనలో బిజెపి ప్రభుత్వం ఉందని , మతం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతు పార్లమెంట్ ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని గుర్తు చేశారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు రాములు, రేణుక, లాలప్ప, కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

## కొడంగల్ మున్సిపల్ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ భారీ ర్యాలీ

– బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డితో కలిసి మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి భారీ రోడ్ షో

– కాంగ్రెస్ అభ్యర్థికి 50వేల మెజారిటీ రాకపోతే రాజీనామా చేస్తావా అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సవాల్ విసిరిన మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి





**కొడంగల్ మే 8 ప్రజా జ్యోతి న్యూస్** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కొడంగల్ మున్సిపల్ కేంద్రంలో నిర్వహించిన రోడ్డు షోలో పాల్గొన్న మహబూబ్ నగర్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మాజీ స్పోర్ట్స్ ఛైర్మెన్ వెంకటేశ్వర్ రెడ్డి. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మాట్లాడుతు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 10 సంవత్సరాల కాలంలో తెలంగాణ ను దేశంలోనే నెంబర్ 1 రాష్ట్రం గా తీర్చి దిద్దారు.కొడంగల్ లో మాకు 50 వేల మెజారిటీ వస్తాది అంటున్న రేవంత్ రెడ్డి 50 వేల మెజారిటి రాకపోతే రాజీనామా చేస్తావా అని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సవాలు విసిరారు.కాంగ్రెస్ వచ్చింది కరెంట్ కష్టాలు మొదలయ్యాయి కాంగ్రెస్ వచ్చింది.. రైతులకు కరెంటు నీరు లేక పంటలు ఎండుతున్నాయి. పదేళ్లు కాలంలో కేసీఆర్ గారు కష్టపడి నిర్మించిన తెలంగాణ 5 నెలల్లో ఆగం చేసిన కాంగ్రెస్ పార్టీ ని ఓడించాలి. తెలంగాణ ప్రజల పక్షాన పార్లమెంట్ లో కొట్లాడటానికి కారుగుర్తు ను గెలిపించాలి.అమలు కానీ హామీలు గ్యారంటీ కార్డు లు చూపించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కేసీఆర్ ఇచ్చిన పథకాలను ఇవ్వడానికి చేతనవ్వటం లేదు..అందుకే కేసీఆర్ బి ఆర్ఎస్ పార్టీబలపరిచిన మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు.ఎంపి అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అమలుకాని కానీ హామీలతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తున్నదని,కారుగుర్తు ఓటు వేయాలని కొరారు.లికొడంగల్ యువతకు తన సొంత కంపనిలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని నిరుద్యోగులకు అండగా ఉంటామని యువతకు మాటిస్తూ బ్యాలెట్ నమూనా లో క్రమసంఖ్య 3 పై కారుగుర్తు కు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మధుసూదన్ రావు యాదవ్ , పలు మండలాలకు చెందిన అధ్యక్ష కార్యదర్శులు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్‌కు బిగ్ షాక్

- కాంగ్రెస్ పార్టీలో చేరిన అక్కంపల్లి గ్రామ మాజీ సర్పంచ్
- ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ తీర్థం



యాలాల్ మే 8 ప్రజా జ్యోతి తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి నాయకత్వంలో పనిచేయాలని బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన యాలాల్ మండలం అక్కంపల్లి గ్రామ తాజ, మాజీ సర్పంచ్ లక్ష్మీ నారాయణ. వారి అనుచరులు దాదాపు 200 మంది కార్యకర్తలు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ మొత్తంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీపై నమ్మకం ఉంచి అసెంబ్లీ స్థానాల్లో అత్యధిక స్థానాలు అందించిన ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో కూడా అత్యధిక స్థానాలను అందిస్తారన్నారు. అక్కంపల్లికి కావలసిన ప్రత్యేక నిధులను అందిస్తానన్నారు. చేపల సంఘాన్ని ఏర్పాటు చేయడానికి ప్రత్యేక కృషి చేస్తారని అన్నారు. నీటి తట్టుకునే విధంగా గ్రామానికి పోరును సాంక్షన్ చేయడం జరిగిందన్నారు. గ్రామానికి కావలసిన ఎలాంటి అవసరాలు ఉన్న తాను ప్రత్యేక దృష్టి సారించి వాటిని పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు.

## మచ్చలేని కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందాం

- జోరుగా ప్రచారం నిర్వహిస్తున్న విశ్వజిత్ రెడ్డి, వడ్ల నందు

వికారాబాద్ ప్రతినిధి, మే 08(ప్రజా జ్యోతి): ఎలాంటి కల్మషం, మచ్చలేని నాయకుడు చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందామని వికారాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ కొండ విశ్వేశ్వర్ రెడ్డి తనయుడు విశ్వసిత్ రెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ వడ్ల నందు సంయుక్త ఆధ్వర్యంలో జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. బుధవారం నియోజకవర్గ పరిధిలోని కోటిపల్లి, ధారూర్ మండల పరిధిలోని హరిదాసు పల్లి తదితర గ్రామాలలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోట్ పల్లి మండలం ఏర్పాటు కళను కల్మషం లేకుండా ప్రజల కళ సహకారం చేసిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించుకుందామని అన్నారు. కోట్ పల్లి మండల కేంద్రములో భారీ ర్యాలీ నిర్వహించి బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతు తెలపాలని మండల ప్రజానికాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యు రమేష్ కుమార్, కోటపల్లి మండల అధ్యక్షుడు క్రిష్ణ యాదవ్, సీనియర్ నాయకుడు పతంగి పాండు, శివకుమార్, రాజు, మహేందర్ రెడ్డి, రవి, మోహన్ రెడ్డి యువ నాయకులు బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ పర్యటనను అడ్డుకుంటాం

- కాంగ్రెస్ ఓబీసీ సెల్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ గొంటి విక్రమ్ యాదవ్

హైదరాబాద్, మే 08 (ప్రజా జ్యోతి) : తెలంగాణలో రాష్ట్రంలో నేడు ఏర్పాటు చేసిన యాదవ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా మధ్యప్రదేశ్(ఎంపీ) ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ హాజరు కావడాన్ని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఈ పర్యటనను అడ్డుకుంటామని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ గొంటి విక్రమ్ యాదవ్ హెచ్చరించారు. బిజెపి యాదవులను ఓటు బ్యాంకు రాజకీయంగా వాడుకుంటుందని అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత పదేళ్ల బిజెపి పాలనలో తెలంగాణ రాష్ట్రం నుండి యాదవులకి ఎలాంటి సముచిత స్థానం కల్పించలేదని అన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ యాదవుల కంచుకోట అని, గతంలో సికింద్రాబాద్ లోక్ సభ స్థానంలో బండారు దత్తాత్రేయ, అంజన్ కుమార్ యాదవ్ గెలవడం జరిగిందన్నారు. ఈ లోక్సభ ఎన్నికల్లో యాదవులకు ఒక్క సీటు కూడా కేటాయించ లేదన్నారు. యాదవులకి కంచుకోటగా ఉన్న సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానాన్ని ఈ ఎన్నికల్లో కేటాయించక పోవడంతో యాదవులకు అన్యాయం జరిగిందన్నారు. యాదవులకు సముచిత స్థానం కల్పించడం లేదని, రాష్ట్రంలో బిజెపి యాదవులకు ఒక్క నామినేట్ పోస్ట్ కూడా కేటాయించలేదని మండి పడ్డారు. యాదవులకు తీవ్ర అన్యాయం చేస్తున్న బిజెపి ఇప్పుడు ఓటు బ్యాంకు రాజకీయం కోసం మధ్యప్రదేశ్ నుంచి విచ్చేసిన మోహన్ యాదవ్ పర్యటనను అడ్డుకుంటామని హెచ్చరించారు.



## ఘనంగా యువ నాయకుడు రాకేష్ గౌడ్ జన్మదినం వేడుకలు



తాండూర్ మే 8 ప్రజా జ్యోతి:- తాండూర్ మండల బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు జి రాకేష్ గౌడ్ జన్మదిన వేడుకలు బుధవారం రోజు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు ఆర్ సి గౌడ్, పట్లోళ్ళ సందీప్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ తుపుద్రు శేఖర్,ల కేక్ కట్ చేసి శుభాకాంక్షలు చెప్పారు. అనంతరం అభిమానులు స్నేహితులు రాకేష్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో అభిమానులు.పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సంక్షేమమే ధ్యేయంగా

# అభివృద్దే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతోంది

- కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి కి ఓటు వేయండి
- శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంఛార్జి వి.జగదీశ్వర్ గౌడ్
- ప్రభుత్వం తరపున అన్ని రకాల కాలనీలలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



శేరిలింగంపల్లి, మే 08(ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్ పరిధిలోని కాకతీయ హిల్స్,కావూరి హిల్స్,అయ్యప్ప సొసైటీ కాలనీ అసోసియేషన్ సభ్యులతో అల్పాహారం కార్యక్రమంలో పాల్గొన్నా చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి ,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని,ప్రభుత్వం తరపున అన్ని విధాలా కాలనీలలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని,ప్రభుత్వం నుంచి భారీగా నిధులు తీసుకువచ్చి నియోజకవర్గంలోని అన్ని డివిజన్లను అభివృద్ధి చేస్తామని అన్నారు.ఎంపీ గెలుస్తే మరింత అభివృద్ధి చేసుకొనే అవకాశం ఉందని అందుకు కార్యకర్తలు సిపాయిల్లా పనిచేలాని కోరారు.మీరు అవకాశం కల్పిస్తే పార్లమెంట్ లో మీ గొంతుకై ఉంటా,జీవితాంతం ప్రజా సేవకే అంకితం చేసాం,పార్లమెంట్ కి వెళ్లే అవకాశం ఇవ్వండి అని అన్నారు,రానున్న ఎంపీ ఎన్నికల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ ఇవ్వాలని కోరారు.మీ సహకారం ఉంటే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ గెలుపుకు పక్క అని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపే లక్ష్యం



చేవెళ్ల ప్రజా జ్యోతి న్యూస్ (08.05.2024)..దేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత తొలి భారత ప్రధాని నరేంద్ర మోదీ దేశాన్ని ముందుకు తీసుకెళ్లడంలో తనదైన పాత్రని అద్భుతంగా పోషిస్తున్నారు, ప్రజలు తనపై ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి అనునిత్యం శ్రమిస్తున్నారు, మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రైతులు మహిళలు సహా సమాజంలోని అడగాలిన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టింది, సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ విశ్వాస్, సబ్ కా ప్రయాస్ అనే ఆలోచన నేడు దేశాన్ని ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా మార్చింది, ప్రజల జీవితాల్లో ఎన్నో మార్పులు తీసుకురావడానికి ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకుంది మోడీ ప్రభుత్వం

జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్ రెడ్డి

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తరపున ఇంటింటి ప్రచారం నిర్వహించిన జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్ రెడ్డి మన్నరి గ్రామ బిజెపి నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు ఖాయం అయిందని కేవలం మెజార్టీ కోసమే ప్రచారం నిర్వహిస్తున్నామని అన్నారు. నరేంద్ర మోదీ,చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమ పథకాల వల్లనేకాదు ఒక హిందువు నేను హిందువునని తలెత్తి తిరిగేటట్లుగా చేసిన ప్రభుత్వమేదైనా ఉందంటే అది బిజెపి ప్రభుత్వమేనని అన్నారు. ఇంతకు మునుపు సరైన నాయకుడు లేకపోవడం వల్ల బీజేపీ పార్టీ బలహీనంగా ఉండేది కానీ ఇప్పుడు ఏ నియోజకవర్గంలో చూసిన బిజెపి పార్టీ బలపడిందని అన్నారు ప్రతి గ్రామంలో యువకులు బిజెపి పార్టీకి భ్రమ్మ రథం పడుతున్నారు అని అన్నారు .యువకులు ప్రజలకు బిజెపి పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులలో వివరిస్తూ ఓటు బ్యాంకును బలపరుస్తున్నారని అన్నారు నాయకుల కార్యకర్తల శ్రమనే బిజెపి పార్టీని బలపరుస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్ రెడ్డి, మల్లారెడ్డి, సత్యనారాయణ, సురేష్ గౌడ్, శ్రీకాంత్, పవీణ్, శ్రీధర్, అంజయ్య, రాజు, విష్ణు,మల్లేష్రవి, రమేష్, మల్లేష్, శ్రీకాంత్, రవి, శ్రవణ్, శివ, అజయ్, హరీష్, మహేష్, రాఘవేందర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.